ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

శుక్రవారం 11, అక్టోబర్ 2024 16 పేజీలు




# బతుకమ్మ.. బతుకమ్మ.. ఉయ్యాలో...



తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచే బతుకమ్మ సంబురాలు గురువారం రాత్రి జరిగిన సద్దుల బతుకమ్మ సంబురాలతో ముగిసింది... "చిత్తు.. చిత్తూల బొమ్మ శివుని ముద్దుల గుమ్మ... బంగారు బొమ్మ దొరికె ఈ వాడలోనా... బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో.." అంటూ మహిళలు ఆడిపాడి చివరి రోజు సందడి చేశారు. తొమ్మిది రోజులు కొలువుదీరిన బతుకమ్మ తల్లిని చివరిరోజు ఆడిపాడి నిమజ్జనం చేసి సాగనంపారు. తమను సల్లంగా చూడమ్మ... అంటూ పూజలు చేశారు. చివరిరోజు కావడంతో సాయంత్రం నుంచే వేడుకలు మొదలయ్యాయి.

## సద్దుల సంబురం...

- వెళ్లి రావమ్మా... గౌరమ్మ...
- చివరిరోజు ఆడిపాడి సందడి చేసిన ఆడపడుచులు
- ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు
- చెరువులు, వాగుల్లో నిమజ్జనాలు
- సందడిగా మారిన ఉమ్మడి జిల్లా

వివరాలు లోపలి పేజీల్లో...

# రైతుల సంక్షేమమే లక్ష్యంగా మార్కెట్ కమిటీ పనిచేయాలి

- సంక్రాంతి నాటికి మద్దులపల్లి మార్కెట్ యార్డ్ పెండింగ్ పనులు పూర్తి
- సన్నరకం వడ్లకు క్వింటాల్‌కు 500రూపాయల బోనస్
- రైతులు లాభదాయక పంట ఆయిల్‌పామ్ సాగుకు ముందుకు రావాలి
- మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న మంత్రులు





16వ పేజీలో...

## రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులను..

# నాణ్యతతో పూర్తి చేయాలి

- చింతగుర్తిలో విద్యుత్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి
- గ్రామాల్లో నూతన ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి
- రఘునాథపాలెం మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన తుమ్మల

ఖమ్మం అర్బన్, అక్టోబర్ 10, ప్రభాతవార్త:

గ్రామాల్లో చేపట్టిన రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులు నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్, సహకార, చేనేత,జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. గురువారం మంత్రి అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్‌తో కలిసి రఘునాథపాలెం మండలంలో



2వ పేజీలో...

# రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులను నాణ్యతతో పూర్తి చేయాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

పలు గ్రామాల్లో పర్యటించి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. రఘునాథపాలెం మండలంలో మంత్రి పర్యటించి ఎంజిఎన్ఆర్ఈజిఎస్ నిధులు అంచనా విలువ రూ.51.50లక్షలతో వి.వి.పాలెంలో చేపట్టిన అంతర్గత (14) సి.సి.రోడ్లు నిర్మాణ పనులకు రూ.68లక్షలతో చింతగుర్తి గ్రామంలో చేపట్టిన (13) సి.సి.రోడ్లు, డ్రైన్ నిర్మాణ పనులకు రూ.45లక్షల50వేలతో గణేశ్వరంలో చేపట్టిన (24) సి.సి.రోడ్లు, డ్రైన్ నిర్మాణ పనులకు రూ.12లక్షలతో చెరువుకొమ్ము తండాలో చేపట్టిన (5),సి.సి.రోడ్డు నిర్మాణ పనులకు రూ.20లక్షలతో వేపకుంట్లలో చేపట్టిన (3) సి.సి.రోడ్లు, డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ వి.వి.పాలెం గ్రామంలో ఐడిసి కార్పొరేషన్ క్రింద ప్రాజెక్టులో ట్రాన్స్ ఫార్మర్ త్వరితగతిన ఏర్పాటు చేయాలని సూచించారు. మిషన్ భగీరథ త్రాగునీటి సరఫరా సమస్యల వివరాలను తెలుసుకున్న మంత్రి వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. చింతగుర్తి గ్రామంలో ఉన్న విద్యుత్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అవసరమైన మేర విద్యుత్ స్తంభాలకు ప్రతిపాదనలు సమర్పించాలని మంత్రి విద్యుత్‌శాఖ అసిస్టెంట్ ఇంజనీర్‌ను ఆదేశించారు. గ్రామంలో నూతన ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని, రెవెన్యూ అధికారులకు సూచించారు. చెరువులకు సర్వే నిర్వహించి ఆక్రమణలకు గురికాకుండా ట్రెంచ్ ఏర్పాటు చేయాలని, చెరువుకొమ్ము గ్రామంలో పాత పైప్‌లైన్‌కు మరమ్మత్తు చేయించాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, జిల్లా నాయకులు సాధు రమేష్‌రెడ్డి మండల ఇంచార్జి మలీదు జగన్, మండల నాయకులు తమ్మిని నాగేశ్వరరావు, మాజీ ఎంపిటిసి ఎర్రగడ్డ హనుమంతరావు, మాజీ ఆత్మ చైర్మన్ లక్ష్మణ్‌గౌడ్,చెరుకూరి పూర్ణ, లాలు, వి.వి.పాలెం సొసైటీ చైర్మన్ రావూరి సైదా బాబు, వేపకుంట్ల మాజీ సర్పంచ్, రమేష్, చింతగుర్తి మాజీ మాలోతు లక్ష్మి, ఎంపిటిసి ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పూల జాతరగా సద్దుల బతుకమ్మ వేడుకలు





**-జనసంద్రమైన మున్నేరు ప్రాంతం బతుకమ్మలు**

**-పోయి రావమ్మ గౌరమ్మ, మళ్ళీ వచ్చే ఏడాదికి మళ్ళీ రావమ్మ**

**-ముగిసిన సద్దుల బతుకమ్మ**

**ఖమ్మం కల్చరల్, అక్టోబర్10, ప్రభాతవార్త:**
తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టే బతుకమ్మ సంబరాలు తొమ్మిది రోజుల పాటు ఆడి చివరి రోజైన సద్దుల బతుకమ్మను ఖమ్మం నగరంలో ఘనంగా జరిపారు.పిల్ల నుండి పెద్దల వరకు ఎన్నాడు ఇంటో నుండి బయటకు వెళ్ళని వారు కుడా ప్రతి ఒక్కరూ కొత్త బట్టలు,వివిధ నగలు ధరించి తాము తయారు చేసిన బతుకమ్మలను చేతబూని మున్నేరుకు చేరుకోగా పూలజాతరగా తలపించింది. గురువారం సాయంత్రం వాడవాడల ఆడపడుచుల బతుకమ్మ ఆట పాటలు నిర్వహించారు.నగరంలో వాడవాడల బతుకమ్మ పాటలు మారుమ్రోగాయి. ప్రకృతి ఆరాధనతో కూడిన బతుకమ్మలను తంగేడు, కట్ల, గన్నేరు, తామర, బీర సీతమ్మ జడకుచ్చులు,అడవి చామంతి, గోరింట, గుమ్మడి, కలువ. వంటి పూలతో బతుకమ్మను అలంకరించుకోని తమ తమ వాడల్లో బతుకమ్మ ఆట,పాటలను నిర్వహించి,మున్నేరు ఒడ్డున పెద్ద సంఖ్యలో బతుకమ్మలతో మహిళలు హజరై బతుకమ్మ ఆట పాటలను కొనసాగించారు.వాటిని చుట్టూరా పేర్చి పల్లె బాణీలో బతుకమ్మ.. బతుకమ్మ ఉయ్యాలో..బంగారు గౌరమ్మ ఉయ్యాలో అంటూ లయబద్ధంగా చప్పట్లు కొడుతూ గీతాలను ఆలపించారు. నగరంలోని శ్రీనివాసనగర్, ప్రకాష్‌నగర్,రోటరీనగర్, ఇందిరానగర్, బ్యాంకు కాలనీ, వీడియోస్‌కాలనీ, జమ్మిబండ, స్తంభాద్రి నగర్, ముత్యాలమ్మ గుడి సెంటర్ గాంధీనగర్, మార్కెట్‌నగర్, బ్రాహ్మణవీధి, కమాన్‌బజార్, రజకవీధి, కాల్వోడ్డు, జూబ్లిపూర, ఆర్టీసి కాలనీ, నాయుడుపేట, టిఆర్ఎస్ కార్యాలయం, వరంగల్ క్రాస్ రోడ్డు,పెద్దతండా, జలగం నగర్, సాయిప్రభనగర్, సారధినగర్, 33వ కార్పోరేట్, 23వ కార్పోరేటర్, ఖానాపురం, వరంగల్ క్రాస్ రోడ్డులో తదితర ప్రాంతాల్లో సద్దుల బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. బతుకమ్మలతో మున్నేరు ఒడ్డు మహిళలతో జన సంద్రంగా మారింది.జనసందడితో నిండిపో యింది. అనంతరం బతుకమ్మలను తలపై పెట్టుకొని సద్దుల బతుకమ్మలను నిమజ్జనం చేసేం దుకు మున్నేరుకు తీసుకొనివచ్చారు. మోయలేని బతుకమ్మలను రిక్షాలో తరలించారు."పోయి రావమ్మ గౌరమ్మ, మళ్ళీ వచ్చే ఏడాదికి మళ్లి రావమ్మ "అంటూ నీటిలో వదిలి పూజించారు. అనంతరం మహిళలు పసుపు గౌరమ్మను తీసుకోని వయనం తీసుకొని,( ప్రసాదాలను ఇచ్చు పుచ్చుకొని ఇచ్చినవమ్మ వాయనం.. పుచ్చుకుంటినమ్మ వాయనం తీసుకున్నారు. అనంతరం బతుకమ్మను కీర్తిస్తు ఇంటికి చేరారు. బతుకమ్మ నిమజ్జనం సందర్భంగా పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు.

# ఆప్తమిత్రుడు బొప్పన గాంధీకి ఘన నివాళ్లు అర్పించిన మాజీ ఎంపీ నామ

**మిత్రుడి బొప్పన గాంధీ పాడే మోసిన మాజీ ఎంపీ నామ**

**ఖమ్మం కార్పొరేషన్, అక్టోబర్ 10, ప్రభాతవార్త:**
ఖమ్మం పట్టణానికి చెందిన ప్రముఖ గ్రానైట్ వ్యాపారి బొప్పన గాంధీ మృతి పట్ల బీఆర్ఎస్ మాజీ లోకసభ పక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు సంతాపం తెలిపారు. చిరకాల మిత్రుడిని కోల్పోవడం బాధాకరమని ఆయన పేర్కొన్నారు. ఖమ్మంజిల్లా గ్రానైట్ పరిశ్రమ అభివృద్ధిలో గాంధీ చేసిన కృషి మరువలేనిదని, పరిశ్రమ ఉన్నత స్థాయికి తీసుకెళ్లడంలో ఆయన పాత్ర విశేషమని



అభినందించారు. కొద్దిరోజుల క్రితం అమెరికాలో మృతి చెందిన బొప్పన గాంధీ భౌతికకాయాన్ని గురువారం నాడు ఖమ్మం నగరంలోని బ్యాంకు కాలనీలోని స్రుజన అపార్ట్‌మెంట్‌లో ఉన్న వారి నివాసానికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా నామ నాగేశ్వరరావు, నామ సోదరుడు శీతయ్య పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం గాంధీ కుటుంబ సభ్యులను నామ పరామర్శించి ఆప్తమిత్రుడి పాడే మోసి తమ మద్య ఉన్న స్నేహబంధం ఎలాంటిదో చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, నామ కుటుంబసభ్యులు, పలువురు రాజకీయ నాయకులు గ్రానైట్ యజమానులు బొప్పన గాంధీ శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.



## ప్రత్యామ్నాయ పంటలు వేయాలి

**టేకులపల్లిలో కలెక్టర్ వీ జితేష్ పర్యటన**

**టేకులపల్లి, ప్రభాతవార్త, అక్టోబర్ 10:**
పత్తి మొక్కజొన్న పంటలకు ప్రత్యామ్నాయ పంటలను వేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ వీ జీతేష్ అన్నారు.టేకులపల్లి మండలంలోని తొమ్మిదో మైలు తండా పంచాయతీలో రైతులతో గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ వీ జితేష్ మాట్లాడారు.. రైతులు లాభాదాయకమైన పంటలు వేయాలని, మునగ,వెదురు, కోరమేను చేప, పంటలపై సూచనలు చేశారు. మొక్కజొన్న, పత్తి పంటలు యొక్క పెట్టుబడి విత్తనం దగ్గర నుంచి గింజ కోసేంతవరకు లాభం బేరీజు వేస్తూ రైతులకు మునగ సాగు వలన ఎకరానికి నికర లాభం 50వేలు వరకు పొందవచ్చని అన్నారు. పాంపాండ్, చేపలు, బాతులు, పెంపకం, పుట్టగోడుగులు వలన లాభాలు పోందవచ్చని అన్నారు. బేతంపూడి గ్రామంలోని బచ్చలకూర అశోర్ చేపల చేరువు చూసి కలెక్టర్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వీరబాబు, ఎపీవో శ్రీనివాస్, ఏవో అన్నపూర్ణ, ఎఈవోలు, రైతులు పాల్గొన్నారు.

## సింగరేణి ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మల వేడుకలు

**-ఆటపాటలతో సింగరేణి పాఠశాల క్రీడామైదానం**

**-ప్రారంభించిన జీఎం జాన్.ఆనంద్**

**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:**



సింగరేణి ఇల్లెందు ఏరియాలోని సింగరేణి క్రీడా పాఠశాల మైదానంలో సింగరేణి సద్దుల బతుకమ్మల వేడుకలు అంబురాన్నంటాయి. వేడుకల్లో సింగరేణి ఏరియా జీఎం జాన్.ఆనంద్,సేవా సమితి అధ్యక్షురాలు జిమ్మి ఆనంద్ పాల్గొని ప్రారంభించారు. ఈ వేడుకల సందర్భంగా క్రీడా మైదానం మొత్తం ఎంతో అంగరంగ వైభోవోపేతంగా విద్యుద్దీపాల నడుమ మిరమిట్లు గొలిపాయి. క్రీడామైదానంలో బతుకమ్మలతో సింగరేణి సేవా సమితి సభ్యులతో పాటు సింగరేణి కార్మికుల ఉద్యోగుల మహిళలు, స్థానిక ప్రజలు వేడుకల్లో పాల్గొని ఎంతో వైభవోపేతంగా బతుకమ్మల పాటలు, ఆటలతో అలరించారు. అంతే కాకుండా పట్టణంలోని పలు వీధుల్లో బతుకమ్మల ఆటపాటలతో మహిళలు తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేటాలా కట్టుబొట్టులతో ఎంతగానో ఆకట్టుకున్నారు.



# రాష్ట్రస్థాయి డ్యూటీ మీట్ పోటీల్లో కూడా
# జిల్లా నుంచి మరిన్ని పతకాలు సాధించాలి

- జోనల్ స్థాయి పోలీస్ డ్యూటీ మీట్‌లో పతకాలు సాధించిన పోలీసు అధికారులు, సిబ్బంది
- అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు

కొత్తగూడెం క్రైం, అక్టోబర్ 10 - ప్రభాతవార్త:

పోలీస్ డ్యూటీ మీట్‌లో భాగంగా ఈ నెల 3,4 తేదీల్లో జోనల్ స్థాయి పోటీలు వరంగల్‌లో నిర్వహించడం జరిగింది. భద్రాద్రి జోన్‌లోని నాలుగు జిల్లాలైన వరంగల్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల నుంచి వివిధ విభాగాల్లో పోటీలకు పోలీస్ అధికారులు, సిబ్బంది హాజరయ్యారు. ఈ పోటీల్లో జిల్లాకు 22 పతకాలు సాధించి జోనల్ స్థాయిలో రెండవ స్థానంలో నిలిచింది. ఏడు బంగారు పతకాలు, ఏడు వెండి పతకాలు, 8 కాంస్య పతకాలు సాధించి జిల్లాకు చెందిన పోలీసు అధికారులు, సిబ్బంది జిల్లాను రెండో స్థానంలో నిలిచే విధంగా కృషి చేశారు. ఈ సందర్భంగా వరంగల్ సీపీ అంబర్ కిషోర్‌ఝా మెడల్స్ అందజేశారు. జోనల్ స్థాయి పోటీల్లో పతకాలు సాధించిన అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు తన కార్యాలయంలో గురువారం ప్రత్యేకంగా అభినందించారు. పోలీస్ శాఖలో నిర్వహించే విధులు పట్ల తమ సామర్థ్యాన్ని పెంచుకునేందుకు, తమ ప్రతిభను చూపేందుకు ప్రతీ ఏటా జోనల్ స్థాయి, రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ పోటీలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ నెల 13న హైదరాబాద్‌లో జరగబోయే రాష్ట్రస్థాయి డ్యూటీ మీట్ పుటీల్లో



కూడా అత్యుత్తమ ప్రతిభ కనపర్చి జిల్లాకు పతకాలు సాధించి పెట్టాలని కోరారు., డీసీఆర్‌బీ ఈఎస్పీ మల్లయ్యస్వామి, కో ఆర్డినేటర్లుగా వ్యవహరించిన క్లూస్ టీం ఇన్‌స్పెక్టర్ అశోక్ కుమార్, ఐటీ కోర్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు రెడ్డి, అశ్వారావుపేట ఇన్‌స్పెక్టర్ అశోక్ రెడ్డిలను ప్రత్యేకంగా అభినందించారు.

- జోనల్ స్థాయి పుటీల్లో పతకాలు సాధించిన అధికారులు...

1. అశ్వారావుపేట సీఐ కరుణాకర్ (రెండు బంగారు, ఒక సిల్వర్, ఒక కాంస్య పతకం)
2. కొత్తగూడెం వన్‌టౌన్ సీఐ ఎం.కరుణాకర్ (ఒక గోల్డ్, ఒక సిల్వర్ మెడల్స్)
3. కొత్తగూడెం టూటౌన్ సీఐ రమేష్ ( ఒక సిల్వర్, ఒక కాంస్య)
4. జూలూరుపాడు ఎస్సై రాణా ప్రతాప్ (ఒక గోల్డ్)
5. చంద్రుగొండ ఎస్సై గంజి స్వప్న ( రెండు సిల్వర్)
6. ఇల్లెందు ఎస్సై నాగుల్ మీరా ( ఒక వెండి)
7. డి. శ్రీనివాస్, పీఆర్‌వో, ఎస్పీ కార్యాలయం ( రెండు సిల్వర్)
8. ఎస్‌కే హుస్సేన్ పీసీ, ఎక్స్‌ప్లోజివ్ డాగ్ హ్యాండ్లర్ (ఒక గోల్డ్)
9. టి. వెంకటేష్, పీసీ, నార్కోటిక్స్, డాగ్ హ్యాండ్లర్ (ఒక గోల్డ్)
10. జి.నరేష్ , పీసీ, బీడీ టీం (రెండు కాంస్యం)
11. ఎం. మహేష్ పీపీ ట్రాకర్, డాగ్ హ్యాండ్లర్ (ఒక గోల్డ్)
12. ఆర్. ప్రశాంత్ , పీసీ, బీడీ టీం (కాంస్యం)
13. ఎం. బాబురావు, పీసీ, బీడీ టీం (కాంస్యం)
14. నరేందర్, వీడియోగ్రఫీ, పీజీ, కేజీఎం ట్రాఫిక్ పోలీస్ (ఒక కాంస్యం).

## నేరాలు-దారుణాలు

### పామాయిల్ ఫ్యాక్టరీని పరిశీలించిన మెచ్చా



అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 10 ప్రభాతవార్త:

అశ్వారావుపేట పామాయిల్ కర్మాగారాన్ని మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి మెచ్చా నాగేశ్వరరావు సందర్శించారు. ఈ సందర్భంగా మెచ్చా మాట్లాడుతూ మాజీ సిఎం కెసిఆర్ రైతుల కోసం ఆలోచించి రూ.36కోట్ల నిధులు మంజూరి చేసి 19.07.2023లో 2.5మెగా వాట్ పవర్ ప్లాంట్ నిర్మాణ పనులు ప్రారంభించడం జరిగిందని అన్నారు. నేడు అది పూర్తి చేసుకొందని అన్నారు. కెసిఆర్ రైతుల కోసం ఆలోచించి అప్పారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేశారని, ఇంకా నియోజకవర్గ అభివృద్ధికి కృషిచేశారని అన్నారు. అధికారం ఎవరికి శాశ్వతం కాదని అభివృద్ధే శాశ్వతమని అన్నారు. ఇదిలా ఉండగా అదే సమయంలో కలెక్టర్ ఫ్యాక్టరీని సందర్శించడానికి వచ్చిన నేపధ్యంలో ఆయన్ను కలుసుకున్న మెచ్చా రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు శ్రీరామమూర్తి, సత్యవరపు సంపూర్ణ, యుగంధర్, అబ్దుల్ జిన్నా తదితరులు పాల్గొన్నారు.

### ప్రారంభోత్సవ పనులు పర్యవేక్షించిన కలెక్టర్



అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 10 ప్రభాతవార్త:

ఈనెల 12న అశ్వారావుపేట పామాయిల్ కర్మాగారంలో నిర్మించబడ్డ 2.5 మెగా వాట్ల విద్యుత్ ప్లాంట్ ప్రారంభం నేపధ్యంలో గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కర్మాగారాన్ని సందర్శించారు. ప్రారంభోత్సవానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఆయిల్‌ఫెడ్ అధికారులు హాజరు కానుండటం, అనంతరం రైతులకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్న క్రమంలో సంబంధిత ఏర్పాట్లను స్థానిక ఆయిల్‌ఫెడ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఏర్పాటు పక్కాగా ఉండాలని సూచించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ కర్మాగారంలో పవర్ ప్లాంట్ ప్రారంభించడం ఎంతో శుభపరిణామమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయిల్‌ఫెడ్ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

### శ్రీ దుర్గా దేవి అవతారంలో అమ్మవారు

అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 10 ప్రభాతవార్త:



స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో 49వ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. కాగా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారు భక్తులకు 8వ రోజైన గురువారం శ్రీ సరస్వతి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ క్రమంలో అమ్మవారికి విశేష పూజలు, కుంకుమ పూజలు, అలంకరణలు, పారాయణాలు జరిపారు. అదే విధంగా అమ్మవారికి 108 రకాల ప్రసాదాలను నైవేద్యంగా సమర్పించారు. ఇదిలా ఉండగా మండల పరిధిలోని గుర్రాలచెరువు గ్రామ శివారులో స్వయంభూగా వెలసిన శ్రీశ్రీశ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలలో అమ్మవారు శ్రీ సరస్వతి దేవి అలంకరణలో భక్తులకు దర్శన మివ్వడం జరిగింది. రామాలయం, కోనేటిబజార్, మద్దిరావమ్మ గుడి సెంటర్, నందమూరికాలనీ, ఫైర్ కాలనీ ప్రాంతాల్లో జరుగుతున్న ఉత్సవాల్లో అమ్మవార్లను వివిధ రూపాలలో అలంకరించగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు. అదే విధంగా సాయంత్రం అన్ని మండపాల వద్ద సందడిగా బతుకమ్మ వేడుకలు జరిగాయి.

### వెదురు సాగుతో అద్భుతమైన ఆదాయం - జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



అశ్వారావుపేట అర్బన్, అక్టోబర్ 10 ప్రభాతవార్త:

వెదురు సాగుతో అద్భుతమైన ఆదాయం వస్తుందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పేర్కొన్నారు. గురువారం మండల పర్యటనలో ఉన్న స్థానిక కొబ్బరి విత్తనోత్పత్తి క్షేత్రాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వెదురుకు రోజురోజుకూ డిమాండ్ పెరుగుతుందని ఇతర పంటలతో పోలిస్తే వెదురు పెంపకం చాలా సురక్షితమైందని అన్నారు. ఏ సీజన్‌లో అయినా మంచి డిమాండ్ వస్తుందన్నారు. వెదురు ఒకసారి నాటడం ద్వారా మీరు దాని నుండి చాలా సంవత్సరాలు లాభాన్ని పొందవచ్చన్నారు. ఈ సాగుకు తక్కువ ఖర్చు, తక్కువ శ్రమ ఉంటుందని బంజర భూమిలో కూడా నాటవచ్చన్నారు. రైతులు గట్టుపైన నాటేందుకు రూ.120చొప్పున నేషనల్ బాంబూ మిషన్ పథకం కింద ఉద్యానశాఖ ద్వారా ఇవ్వడం జరుగుతుందన్నారు. దీనికి గాను ఆసక్తి గల రైతులు పట్టాదార్ పాస్‌బుక్, బ్యాంక్ పాస్‌బుక్, ఆధార్ కార్డు జిరాక్స్‌లతో ఉద్యాన శాఖ అధికారులకు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యానశాఖ అధికారి జె కిషోర్, ఉన్నారు.

### దేశం గొప్ప వ్యక్తిని కోల్పోయింది

అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 10 ప్రభాతవార్త:

పారిశ్రామిక వేత్త రతన్ టాటా మరణం దేశానికి తీరని లోటని మాజీ ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి పేర్కొన్నారు. న్యాయ పరంగా వ్యాపారం చేస్తూ నిబద్ధతకు, విలువలకు కట్టుబడిన గొప్ప వ్యక్తిగానే కాకుండా దాతృత్వానికి మారుపేరుగా రతన్ టాటా మంచి గుర్తింపు తెచ్చుకున్నారని అన్నారు. ఆయన ఇక మన మధ్యలేక పోవడం బాధాకరమన్నారు. వారి ఆత్మకు శాంతిచేకూరాలని ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

### అంకంపాలెం సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శిగా నానారావు



దమ్మపేట, అక్టోబర్ 10 ప్రభాతవార్త:

మండలంలోని అంకంపాలెం సిపిఎం పార్టీ గ్రామ శాఖ నూతన కార్యదర్శిగా పెనుబల్లి నానారావు ఎన్నికయ్యారు. గురువారం జరిగిన గ్రామ శాఖ సమావేశంలో ముందుగా కామ్రేడ్ ఏచూరి సీతారాం చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం నాయకులు దొడ్డా లక్ష్మీనారాయణ, మోరంపూడి శ్రీనివాసరావులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా, కార్మిక, రైతాంగ విధానాలను ఎండకట్టారు. ఈ కార్యక్రమంలో కొరసా పుల్లారావు, ఎర్రప్ప, భుజంగరావు, లక్ష్మణరావు, కన్నారావు, చంద్రమ్మ, పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

### నాగుపల్లిలో రక్తదాన శిబిరం

దమ్మపేట, అక్టోబర్ 10 ప్రభాతవార్త:



మండల పరిధిలోని నాగుపల్లి గ్రామంలో యువసేన సమితి ఆధ్వర్యంలో గురువారం రక్తదాన శిబిరం నిర్వహించారు. అదే విధంగా బిపి, షుగర్ పరీక్షలు జరిపి మందులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా యువ నాయకులు వాడే వీరాస్వామి హాజరై మాట్లాడుతూ ఆపత్కాలంలో వ్యక్తులకు రక్తదానం చేయడం వలన వారి విలువైన ప్రాణాలు కాపాడవచ్చన్నారు. ఆరోగ్యకరమైన వ్యక్తులు జీవితంలో ఎన్నిసార్లు అయినా రక్తదానం చేయవచ్చునని తెలిపారు. యువసేన సమితి ఈ కార్యక్రమం నిర్వహించడం పట్ల వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో జొన్నలగడ్డ రాజు, ఇస్లావత్ శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు చట్టూరి వెంకట్, నితిన్, కేశవులు, అమ్మ ఫౌండేషన్ సభ్యులు అబ్దుల్లా, వెంకట్, మణి, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.




## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు అమరవాది మధు, పొడిచేటి రామభద్రాచార్యులు ముందుగా శ్రీస్వామి వారి సహస్త్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణిత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

## ఐశ్వర్యలక్ష్మి అలంకారంలో అభయమిచ్చిన శ్రీలక్ష్మీతాయారమ్మ వారు

### -నేడు వీరలక్ష్మి అలంకారంలో

### భక్తులకు దర్శనమివ్వనున్న అమ్మవారు

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో శ్రీదేవీశరన్నవరాత్రోత్సవ ప్రయుక్త విజయదశమి వేడుకలు నేత్రపర్వంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ అష్టలక్ష్మి అలంకారాలలో దర్శనమిస్తుండగా ... గురువారం ఐశ్వర్యలక్ష్మి అలంకారంలో దర్శనమిచ్చి భక్తులను దీవించారు. అర్చకస్వాములు ముందుగా ఉదయం అమ్మవారి సన్నిధిలో అభిషేకం, అమ్మవారిని ఐశ్వర్యలక్ష్మి అలంకారం గావించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. మధ్యాహ్నం కుంకుమార్చన, విశేషదర్బారు సేవ, నివేదన, మంత్రపుష్పం, భక్తులకు ప్రసాద వినియోగం తదితర కార్యక్రమాలను నిర్వహించారు. అర్చకస్వాములు ఈ సందర్భంగా ఐశ్వర్యలక్ష్మి అలంకార విశిష్టతను వివరించారు. అనంతరం అనేకమంది మహిళలు అమ్మవారి ముందు సామూహిక కుంకుమార్చన పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అదేవిధంగా నేడు శ్రీలక్ష్మీతాయారమ్మవారు వీరలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు.



## వీరలక్ష్మిగా దర్శనమిచ్చిన శ్రీమహాలక్ష్మి అమ్మవారు

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంకు సమీపంలోని బ్రాహ్మణవీధిలో ఏర్పాటు చేసిన శ్రీమహాలక్ష్మి అమ్మవారి మండపం వద్ద శ్రీదేవీశరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత ఘనంగా జరుగుతున్నారు. ఈ సందర్భంగా అమ్మవారు గురువారం వీరలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. వీరలక్ష్మి అలంకారంలో ఉన్న అమ్మవారిని భక్తుల కన్నులవిందుగా దర్శించుకుని కోరికలను తీర్చమని వేడుకున్నారు. అదేవిధంగా మహిళా భక్తులు అమ్మవారి ముందు సామూహిక కుంకుమపూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండప కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## నిజరూపాలంకరణలో అమ్మవారి దర్శనం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలోని పాత మార్కెట్‌లో పాతమార్కెట్ వర్తక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీకనకదుర్గమ్మ మండపం వద్ద శ్రీదేవీశరన్నవరాత్రి మహోత్సవాలు కన్నుల విందుగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా కనకదుర్గమ్మ వారు గురువారం నిజరూపాలంకరణలో భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. పలువురు దంపతులు పీటలపై కూర్చొని అమ్మవారికి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ప్రతి రోజు నిత్యాన్నదానం జరపడం విశేషం. కావున గురువారం జరిగిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు అమ్మవారి అన్నప్రసాదాన్ని స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. కమిటీ సభ్యులు, భవాని మాలధారులు, భక్తులు పాల్గొన్నారు.

## భద్రాద్రి దేవస్థానం ఆవరణంలో ఘనంగా బతుకమ్మ సంబురాలు

### -పాల్గొన్న కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థాన యంత్రాంగంలోని మహిళల ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. రంగురంగుల పూలతో మహిళలు నిలువెత్తు బతుకమ్మలను పేర్చారు. బతుకమ్మలను దేవస్థానం ఆవరణంలో వైకుంఠ ద్వారం వద్దకు తీసుకుని వచ్చి చప్పట్లు కొడుతూ, పాటలు పాడుతూ వేడుకలను చేపట్టారు. ఈ కార్యక్రమానికి దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి హాజరై ఆడపాటల్లో పాల్గొన్నారు. ఎంగిలి పువ్వుతో ప్రారంభమైన ఈ వేడుకలు సద్దుల బతుకమ్మతో ముగిసాయి. అదేవిదంగా పట్టణంలోని వివిధ కాలనీలలోని మహిళలు బతుకమ్మలను పేర్చి వైకుంఠ ద్వారం వద్దకు వచ్చి సంబురాలు నిర్వహించారు. బతుకమ్మ వేడుకల సందర్భంగా దేవస్థాన ప్రాంగణంతా పండుగ వాతావరణం నడుమ సందడి నెలకొంది. అనంతరం బతుకమ్మలను తలపై పెట్టుకుని వెళ్ళి గోదావరిలో వదిలారు. గోదావరి తల్లి పూల తోటను తలపిస్తూ మురిసిపోయింది.



## సనామోటార్స్‌ను ప్రారంభించిన పొదెం వీరయ్య

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలోని చర్ల రోడ్డులో నూతనంగా నిర్మించిన సనా మోటర్స్ మెకానికల్ వర్క్‌షాపును తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య గురువారం ప్రారంభించారు. ముందుగా సనా మోటర్స్ యజమాని సుభాని పొదెం వీరయ్యకు పుష్పగుచ్ఛాన్ని అందజేసి స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా పొదెం వీరయ్య మాట్లాడుతూ .. పట్టణ ప్రజలకు అందుబాటులోకి నూతన పరికరాలతో ఎంతో అనుభవం ఉన్న మెకానికల్ వర్స్క్ సంస్థను తీసుకురావడం అభినందనీయమని, ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పొదెం వీరయ్య వెంటపలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, పట్టణ ప్రముఖుడు భూక్యా బాల్య తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ కొలువులోకి పోలీసు కానిస్టేబుల్

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భద్రాచలం ఏజెన్సీకు చెందిన 2012వ బ్యాచ్ పోలీసు కానిస్టేబుల్ పీ.విజయ రత్నారావు ఉపాధ్యాయుల కొలువులో చేరనున్నారు. వివరాలలోకి వెళితే తాను ఎంతో ఇష్టపడే ఉపాధ్యాయ ఉద్యోగాన్ని సాధించడానికి కృషి చేశారు. ఇంతలో పోలీసు శాఖలో ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల కాగా పరీక్ష రాసి కానిస్టేబుల్ ఉద్యోగం సాధించాడు. అక్కడితో ఆగకుండా ఉపాధ్యాయ వృత్తిపై ఉన్న మక్కువను చంపుకోకుండా మొక్కవోని దీక్షతో ప్రయత్నించి ఎట్టకేలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన డీఎస్సీ పరీక్ష ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించాడు. గత 12 యేండ్లుగా పోలీసు ఉద్యోగంలోను ఎటువంటి మచ్చా లేకుండా రాణించి, నేడు ఉపాధ్యాయ కొలువులోకి వెళ్ళబోతున్న విజయరత్నారావుకు పలువురు ప్రముఖులు, ఏజెన్సీ వాసులు, స్నేహితులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## నిత్యావసర సరుకుల ధరలు తగ్గే చర్యలు చేపట్టాలి

### -సీపీయం జిల్లా కమిటీ సభ్యుడు

### యలమంచి వంశీకృష్ణ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



సామాన్య పేద ప్రజలకు అందుబాటు లోకి లేకుండా రోజు రోజుకు పెరుగు తున్న నిత్యావసర సరుకుల ధరలను తగ్గేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని సీపీయం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు యలమంచి వంశీకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దుమ్ముగూడెం మండలం రామచంద్రాపురం గ్రామంలో ఆ గ్రామ ఏడవ శాఖ మహాసభ కారం నర్సింహారావు అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ శాఖ సమావేశాలలో యలమంచి వంశీకృష్ణ పాల్గొని మాట్లాడుతూ ... నిత్యావసర ధరలు పెరిగి సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజలను గాలికి వదిలేసిందని ఆయన విమర్శించారు. అంతర్జాతీయ మార్కెట్‌లు క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గినప్పటికి మన దేశంలో మాత్రం పెట్రోల్, డీజిల్ ధరలు ఏ మాత్రం తగ్గించకుండా ఆయిల్ కంపెనీలకు కోట్లాది రూపాయలు లాభం చేకూర్చే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆయన దుయ్యబట్టారు. ప్రజాసమస్యల పరిష్కారం కోసం సీపీయం పార్టీ పోరాటాలకు ముందు ఉంటుందని, రానున్న రోజుల్లో సమస్యల పరిష్కారానికి ఉద్యమించాలని, కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు. ఈ శాఖ మహాసభలో నాయకులు పాండ్రు అచ్చిరాజు, కారం బాబు, కారం కనక, ఇర్ప మల్లూరు, సోందె నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# దుర్గాదేవి సన్నిధిలో అన్నదానం



*చంద్రుగొండ, అక్టోబర్ 10 - ప్రభాతవార్త:*

మండలంలోని అయ్యన్నపాలెం గ్రామంలో వడ్డెరసంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతిష్టించిన దుర్గాదేవి సన్నిధిలో గురువారం అన్నదానం చేశారు. అన్నదాన కార్యక్రమాన్ని వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షుడు ఉప్పతల ఏడుకొండలు ప్రారంభించారు. తొలుత అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భోజ్యా నాయక్, కృష్ణారెడ్డి, బొర్రా సురేష్, గాదె శివప్రసాద్, బడుగు కృష్ణవేణి, సాంబ, రాందాస్‌లు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టు కార్యకర్తలందరూ మార్క్స్ జీవిత చరిత్రను అధ్యయనం చేయాలి



*కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 10 - ప్రభాతవార్త:*

మానవజాతిని దోపిడీ నుంచి విముక్తి చేయగల కమ్యూనిస్టు సిద్ధాంతం సృష్టించిన ప్రపంచ గతిని మార్చిన కారల్ మార్క్స్ జీవిత చరిత్రను ప్రతీ కమ్యూనిస్టు తప్పనిసరిగా అధ్యయనం చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ మెంబర్ సోమయ్య పిలుపునిచ్చారు. కొత్తగూడెంలో మార్క్సిస్టు స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో కారల్ మార్క్స్ జీవితంపై జరిపిన స్టడీ సర్కిల్‌లో ఆయన మాట్లాడారు. జర్మనీ, ఇంగ్లాండ్, ఫ్రాన్స్ దేశాల్లో జరుగుతున్న కార్మిక వర్గ పోరాటాలకు సమన్వయం పర్చడం, వాటికి మార్గదర్శకత్వం వహించడం, పోరాటాలను రూపొందించడం లాంటి వాటిలో క్రియాశీలకమైన పాత్ర నిర్వహించారని పేర్కొన్నారు. విద్యార్థి దశ నుంచే మార్క్స్ ఆనాడు సమాజాన్ని ప్రభావితం చేసిన జర్మన్ తత్వాశాస్త్రాన్ని, బ్రిటీష్ ఆర్థిక శాస్త్రాన్ని, ఫ్రెంచ్ సోషలిస్టు సిద్ధాంతాన్ని బాగా అధ్యయనం చేశాడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏజే రమేష్, అన్నవరపు కనకయ్య, మచ్చ వెంకటేశ్వర్లు, బ్రహ్మాచారీ, లిక్కి బాలరాజు, అన్నవరపు సత్యనారాయణ, రేపాకుల శ్రీనివాస్, భూక్యా రమేష్, నందిపాటి రమేష్, వీరభద్రం, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధాశ్రమంలో అన్నదానం

*కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 10 - ప్రభాతవార్త:*



సింగరేణి ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రటరీ గుండా శ్రీనివాస్ ఆధ్వర్యంలో తన కుమారుడు సాయిసాత్విక్ పుట్టిన రోజు సందర్భంగా సత్యసాయి అనాథ శరణాలయంలో వృద్ధులకు, అనాథలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో సునీల్ కుమార్, కాంతారావు, ఆకునూరి కనకరాజు, మాధవనాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఏరియాలో ఫ్యామిలీ డే, బతుకమ్మ సంబురాలు



*రుద్రంపూర్, అక్టోబర్ 10 - ప్రభాతవార్త:*

సింగరేణి కొత్తగూడెం ఏరియా రుద్రంపూర్ ప్రగతివనం పార్కులో ఫ్యామిలీ డే, బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరియా జీఎం శాలెంరాజు ముఖ్య అతిథిగా పాల్గొని వేడుకలను ప్రారంభించారు. స్థానిక మహిళలు బతుకమ్మలను తెచ్చి ఆడిపాడి సందడి చేశారు. అనంతరం జీఎం మాట్లాడుతు... సీఎండీ బలరాం ఆదేశాల మేరకు సంస్థ వ్యాప్తంగా బతుకమ్మ, ఫ్యామిలీ డే వేడుకలు ఘనంగా నిర్వహించడం జరుగుతోందని అన్నారు. ప్రతీ ఒక్కరూ కుటుంబ సమేతంగా ఈ వేడుకల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో మధురవాణి శాలెంరాజు, ఏరియా ఏఐటీయూసీ నుంచి గట్టయ్య, ఐఎన్‌టీయూసీ నుంచి ఎండీ రజాక్, సీఎంవోఏఐ అధ్యక్షుడు ఎంవీ నరసింహారావు, ఎస్‌వోటు జీఎం కోటిరెడ్డి, ఏజీఎం సివిల్ రామకృష్ణ, హనా సుమలత, అధికారులు పాల్గొన్నారు.

# బీసీ, ఓబీసీ వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశం



*రుద్రంపూర్, అక్టోబర్ 10 - ప్రభాతవార్త:*

ఓసీ, ఓబీసీ వెల్ఫేర్ కార్పోరేట్ మీటింగ్ అమిరిశెట్టి నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగింది. ముందుగా సింగరేణి సీఎండీ బలరాం నాయక్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఓసీ, ఓబీసీ వెల్ఫేర్ అసోసియేషన్‌కు చీఫ్ లైజన్ ఆఫీసర్‌ను నియమించినందుకు ధన్యవాదాలు తెలిపారు. బీసీ, ఓబీసీ వెల్ఫేర్ అసోసియేషన్‌కు ఒక ఏరియా లైజనింగ్ ఆఫీసర్‌ను నియమించాలని, ఆఫీస్ నిర్వహించేందుకు సింగరేణి క్వార్టర్‌ను కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్లేష్, కూసన వీరభద్రం, వి.వెంకటేశ్వర్లు, పీతాంబరం, శ్రీణివాస్, ప్రకాష్, వెంకటేశ్వర్లు, సురేష్, వెంకట రమణ, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# యువకులు మృతిచెందడం బాధాకరం



*కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 10 - ప్రభాతవార్త:*

ప్రయోజకులై కుటుంబాన్ని ఆదుకోవాల్సిన యువకులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం బాధాకరమని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా అన్నారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పాల్వంచ మండలం జగన్నాథపురం గ్రామానికి చెందిన యువకులు బానోత్ సంతోష్ (24), గుగులోత్ మనోహర్ (22) మృతదేహాలకు గురువారం కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రిలో పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం కుటుంబ సభ్యులు, బంధువులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. యువకుల మృతిపట్ల సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఎంతో భవిష్యత్తు ఉన్న యువకులు ప్రమాదంలో మృతి చెంది తల్లిదండ్రులకు కడుపుకోత మిగిల్చారని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ట్రాఫిక్ వ్యవస్థను పటిష్టం చేయాలని అన్నారు. ఆయన వెంట మనుబోతుల సత్యనారాయణ, లావుడ్యా వినాయక్‌లు ఉన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు - డీఎంహెచ్‌వో భాస్కర్ నాయక్



*కొత్తగూడెం, అక్టోబర్ 10 - ప్రభాతవార్త:*

ప్రపంచ మానసిక ఆరోగ్య దినం సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో వైద్య సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. డీఎంహెచ్‌వో డాక్టర్ భాస్కర్ నాయక్ మాట్లాడుతూ... మానసిక ఆరోగ్యం అంటే మనసుకు సంబందించిన ఆరోగ్యం అని, ఇది మన ఆలోచనలు, బావాలు, ప్రవర్తనలకు సంబంధించిందని, మానసిక ఆరోగ్యం మంచిదైతే మనం జీవితాన్ని సమర్ధవంతంగా ఎదుర్కోగలమని, మానసికంగా ఆరోగ్యంగా ఉండాలంటే మంచి జీవనశైలి, నియమిత వ్యాయామం, మంచి సంబంధాలను నిర్మించడం ఒత్తిడిని తగ్గించుకోవడం ధ్యానం, యోగాలను నిత్యం అలవర్చుకోవాలన్నారు., ఈ సందర్భంగా కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్సీడీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ మధువరణ్, డాక్టర్ బాలాజీ నాయక్, డాక్టర్ స్పందన, డాక్టర్ కల్యాణ్, ఫయాజుద్దీన్, సిబ్బంది పాల్గొన్నారు.

# క్లినికల్ ఎస్టాబ్లిష్ యాక్టు ప్రకారం ఆస్పత్రుల అనుమతులు ఉండాలి - డీఎంహెచ్‌వో డాక్టర్ భాస్కర్‌నాయక్



*కొత్తగూడెం, అక్టోబర్ 10 - ప్రభాతవార్త:*

క్లినికల్ ఎస్టాబ్లిష్ యాక్టు ప్రకారం ప్రైవేట్ ఆస్పత్రులకు అన్ని రకాల ప్రభుత్వ అనుమతులు ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అదికారి డాక్టర్ భాస్కర్ నాయక్ సూచించారు. గురువారం పట్టణంలోని చుంచుపల్లి మండల కేంద్రంలో ఉన్న పలు ప్రైవేట్ ఆస్పత్రులను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రుల్లో సరైన సౌకర్యాలు కల్పించాలని, విధులు నిర్వహిస్తున్న సిబ్బంది విద్యార్హతలు పరిశీలించి పలు సూచనలు చేశారు. ఆస్పత్రిలో నిర్వహిస్తున్న సేవలు తదితర అంశాలపై క్షుణ్ణంగా పరిశీలన చేసి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అనుమతులు లేనిదే వైద్యం చేయరాదని అన్నారు. ఆయన వెంట ప్రోగ్రాం అధికారి డాక్టర్ మధువన్, డిప్యూటీ డెమో ఫైజ్ మొహియుద్దీన్, పాయం శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

# చిరువ్యాపారులకు ప్రభుత్వం ఆదుకోవాలి

*కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 10 - ప్రభాతవార్త:*

చిరువ్యాపారులను నిర్వహిస్తు కుటుంబాలను పోషించుకుంటున్న పేదలను ప్రభుత్వం ఆదుకోవాలని జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా కోరారు. బూడిదగడ్డ ఏరియాలో సనా టీ స్టాల్, పాన్ షాపును గురువారం ప్రారంభించి షాప్ యజమానికి శుభాకాంక్షలు తెలిపారు. చాలా మంది యువకులు ఉన్నత చదువులు చదివినప్పటికీ సరైన ఉద్యోగం రాకపోవడంతో స్వయం ఉపాధి వైపు మొగ్గు చూపుతున్నారని, ఇలాంటి వారిని ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విజయకు మార్, ధర్మరాజు, వెంకటేశ్వర్లు, యూసుఫ్, అజీజ్, గౌస్‌లు పాల్గొన్నారు.,

# 36 వార్డులో బతుకమ్మ సంబురాలు




కొత్తగూడెం, అక్టోబర్ 10 - ప్రభాతవార్త: మున్సిపాలిటీ పరిధిలోని 36వ వార్డులో కౌన్సిలర్ బీమా శ్రీవల్లి ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ సంబురాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వార్డు మహిళలు అందరూ బతుకమ్మలు ఆడిపాడి సందడి చేశారు.

# పోయిరా బతుకమ్మ పోయిరా.. తిరిగి మా ఇంటికి రావమ్మ - ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు




కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 10 - ప్రభాతవార్త: పోయిరా బతుకమ్మ పోయిరా తిరిగి మా ఇంటికి రావమ్మా.. అంటూ భక్తిశ్రద్ధలతో తొమ్మిది రోజుల పాటు పూజలు అందుకునర్న చివరి రోజు గురువారం పూజలు నిర్వహించి ఆ బతుకమ్మను మొర్రేడువాగులో నిమజ్జనం చేసేందుకు మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. పట్టణ పరిధిలోని సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. వేకువ జాము నుంచే పూల సేకరణకు చిన్నా, పెద్దా తేడా లేకుండా వెళ్లి తంగేడు, గునుగు తదితర పూలను సేకరించి బతుకమ్మలను పేర్చుటలో మహిళలు పోటీ పడ్డారు. ఈ క్రమంలో మహిళలు ఉత్సాహంగా బతుకమ్మలను ఆడి తమను పిల్లాపాపలతో, పాడి పంటలతో, అష్టైశ్వర్యాలతో చల్లగా చూడమని గౌరమ్మను ప్రార్థించారు. అనంతరం సమీపంలోని చెరువులలో, వాగులలో హారతులు ఇచ్చి బతుకమ్మలను వదిలారు.

# ఉజ్వల సింగరేణి - ఉద్యోగుల పాత్రపై అవగాహన కార్యక్రమం

కొత్తగూడెం, అక్టోబర్ 10 - ప్రభాతవార్త:



కార్పోరేట్ సెంట్రల్ స్టోర్స్, మెయిన్ హాస్పిటల్లో సింగరేణి ఉద్యోగులకు ఉజ్వల సింగరేణి - ఉద్యోగుల పాత్రపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు., సింగరేణి సంస్థ స్థితి గతులు, బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత, లాభాల్లో వృద్ధి, వివిధ రంగాల్లో విస్తరణ అంశాలు భవిష్యత్తు ప్రణాళికలు లాంటివి ప్రతీ ఒక్క ఉద్యోగికి అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సీఎండీ బలరాం ఆదేశాల ప్రకారం సింగరేణి అన్ని ఏరియాల్లో ఉద్యోగులకు ఉజ్వల సింగరేణి ఉద్యోగుల పాత్రపై అవగాహన కల్పించే కార్యక్రమంలో భాగంగా గురువారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. డైరెక్టర్లు సత్యనారాయణ రావు, వెంకటేశ్వర్‌రెడ్డిలు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాబోయే రోజుల్లో సింగరేణి సంస్థ ఈ పోటీ ప్రపంచంలో నిలదొక్కుకోవాలంటే సింగరేణి సంస్థ తీసుకోవాల్సిన భవిష్యత్తు ప్రణాళికలు, సంస్థ స్థితిగతులు తదితర వాటిని వివరించారు., భవిష్యత్తులో కూడా సంస్థ మనుగడ సాధించాలంటే బహుముఖ వ్యాపార విస్తరణ చేయాలని, కేవలం బొగ్గు మాత్రమే కాకుండా ఖనిజ పరిశ్రమల్లోకి కూడా సింగరేణి సంస్థ విస్తరించడానికి కృషి చేస్తున్నామని అన్నారు. అనంతరం అందరికీ విందు భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నుంచి వంగా వెంకట్, ఎస్‌వీ రమణమూర్తి, ఐఎన్‌టీయూసీ నుంచి త్యాగరాజన్, పీతాంబర రావు, జీఎంలు విజయభాస్కర్‌రెడ్డి, సురేష్‌బాబు, ఏలీశా, ఫిట్జరాల్డ్ జేసురత్నం, సాయిబాబు, సుబ్బారావు, కవితా నాయుడు, సామ్యూల్ సుధాకర్ సీఎంఓ సుజాత తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాత కరుణాకటాక్షాలు మనందరికీ ఉండాలి: కొత్వాల




పాల్వంచ టౌన్, అక్టోబర్ 10 - ప్రభాతవార్త: ఆదిశక్తి దుర్గామాత కరుణాకటాక్షాలు మనందరికీ ఉండాలని, ఆమె ఆశీస్సులే మనకు శ్రీరామరక్ష అని రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ ఛైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. శ్రీదేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం దుర్గాష్టమి సందర్భంగా పట్టణంలోని పలు ఉత్సవ మంటపాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక బొల్లోరిగూడెంలోని లలిత కామేశ్వరస్వామి దేవాలయంలో చండీ హోమం నిర్వహించారు. లలిత సహస్రనామాలతో కుంకుమార్చన చేశారు. రామాలయం వద్ద ఉత్సవ మంటపాల్లో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మంటపాల నిర్వాహకులు సుమారు 3వేల మంది భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమాల్లో మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, కొండం వెంకన్న, లేబర్ సెల్ ఛైర్మన్ సాదం రామకృష్ణ, నిర్వాహకులు సురేష్, వై.వెంకటేశ్వర్లు, కాపర్తి వెంకటాచారి, రాంచందర్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బతుకును కోరుకునే పూలపండుగ



పాల్వంచ, అక్టోబర్ 10 - ప్రభాతవార్త: అందరూ బాగుండాలని మహిళలు కోరుకునే పండుగ బతుకమ్మ పండుగని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గురువారం పాల్వంచ పట్టణ ప్రాంతాల్లోని పలు బస్తీల్లో జరిగిన సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొని మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మహిళలతో కలిసి ఆడిపాడి సందడి చేశారు., బతుకమ్మ, దసరా తెలంగాణ సంస్కృతికి ప్రతిబింబం అని, దేశంలో, ప్రపంచ దేశాల్లో స్థిరపడిన తెలంగాణ కుటుంబాలకు అనుగుణంగా జరుపుకునే పండుగ అని అన్నారు. మహిళలు సంతోషంగా ఉంటే దేశం సుభిక్షంగా ఉంటుందని అన్నారు. ప్రతీ ఒక్కరూ ప్రకృతిని కాపాడుకోవాల్సిన అవసరాన్ని గుర్తు చేసేందుకు బతుకమ్మ పండుగ దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సాబీర్‌పాషా, కమిషనర్ ధాకు నాయక్, చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాసరావు, అడుసుమిల్లి సాయిబాబా, వీసంశెట్టి పూర్ణచం దర్‌రావు, బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, నూనావత్ గోవిందు, శనిగరపు శ్రీనివాసరావు, వైఎస్ గిరి, వేములపల్లి శేఖర్, భూక్యా విజయ్, రంజిత్, అజయ్, రవి, వెంకన్న, రాంమోహన్‌లు పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతిలో బతుకమ్మ ఒక భాగం




కూసుమంచి, అక్టోబర్ 10 - ప్రభాతవార్త: తెలంగాణ సంస్కృతిలో బతుకమ్మ భాగమని రాష్ట్ర రెవెన్యూశాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు., గురువారం రాత్రి పరికిసింగారం గ్రామంలో జూకూరి గోపాలరావు ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో మాట్లాడుతూ... ప్రతీ సంవత్సరం ఆనవాయితీగా నిర్వహిస్తున్న బతుకమ్మ వేడుకలు పెరిక సింగారంలో ఎంతో ఆహ్లాదాన్ని పంచుతాయన్నారు. 51 అడుగుల బతుకమ్మ అందరినీ ఆకట్టుకుంది. మంత్రి పొంగులేటి మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు. దుర్గామాత విగ్రహం దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు మంత్రికి ఆశీర్వచనాలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చండ్రుగొండ

# 108లో గర్భిణీ ప్రసవం



లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 10 - ప్రభాతవార్త: మండలంలోని బంగారుచెలక పంచాయతీ చింతపెంటగూడెం గ్రామానికి చెందిన చాటి శాంత అనే గర్భిణీకి పురిటి నొప్పులు ఎక్కువ కావడంతో 108లో కొత్తగూడెం తరలిస్తున్నారు. ఈ క్రమంలో నొప్పులు అధికం కావడంతో ఈఎంటీ రాధా, పైలెట్ కేవీ రామారావులు మార్గమధ్యలో శాంత పరిస్థితిని చూసి కాన్పు చేశారు. శాంత పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది. తల్లీబిడ్డ ఇద్దరూ క్షేమంగా ఉన్నారు. వారిని రామవరం ఎంసీహెచ్‌కు వైద్య సేవల నిమిత్తం తరలించారు.

# పద్మవిభూషణ్ రతన్‌టాటాకు ఘన నివాళి




పాల్వంచ టౌన్, అక్టోబర్ 10 - ప్రభాతవార్త: భారత పారిశ్రామిక దిగ్గజం, పద్మ విభూషణ్ రతన్ టాటా మృతికి పాల్వంచ పట్టణ కాంగ్రెస్ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. పాల్వంచలోని పట్టణ కాంగ్రెస్ కార్యాలయంలో అధ్యక్షుడు నూకల రంగారావు ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. భారత పారిశ్రామిక రంగం ఇంత అభివృద్ధి చెందడానికి అంకురార్పణ జరిగిందంటే టాటాల కుటుంబ పూర్వీకులే కారణమని, కేవలం లాభ నష్టాలు అంచనా లేకుండా దేశంలోని ప్రజలకు అవసరమయ్యే ఉప్పు నుంచి ఉక్కు వరకు భారతదేశంలోనే తయారయ్యే విధంగా పరిశ్రమలను ఉద్యోగాల కల్పన, దేశ ఆర్థిక అభివృద్ధిలో కీలకపాత్ర పోషించారని అన్నారు. రతన్‌టాటా తన సంపాదనలో 60 శాతం సామాజిక సేవ కోసం వినియోగించడం హర్షించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఎన్ చారీ, రాము నాయక్, విజయ్, దేవీలాల్, చాంద్, జల్లూరపు నాగేశ్వరరావు, హుస్సేన్ నాయక్, కట్టా సోమయ్య, గణేష్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న పశువుల పట్టివేత

పాల్వంచ క్రైం, అక్టోబర్ 10 - ప్రభాతవార్త:



మోరంపల్లి బంజర నుంచి అక్రమంగా తరలిస్తున్న పశువులను బీజేపీ నాయకులు అడ్డుకున్నారు., డీసీఎం వ్యాన్‌లో అక్రమంగా ఆవులను తరలిస్తున్నట్లు తెలుసుకున్న బీజేపీ నాయకులు భూక్యా రవి నాయక్, బట్టు శివ నాయక్, గంధం ప్రసాద్, క్రాంతి చౌదరి, సాయివంశీలు పోలీసులకు సమాచారం అందించి పశువులను పట్టుకున్నారు.,

## విద్యతో మంచి భవిష్యత్తు సాధ్యం

### బాలసదనం పిల్లలతో కలిసి భోజనం చేసిన జిల్లా కలెక్టర్




ఖమ్మం, అక్టోబర్ 10, ప్రభాతవార్త: మనం బాగా చదువుకుంటే మంచి భవిష్యత్తు ఉంటుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అన్నారు. బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న అనంతరం బుధవారం రాత్రి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ బాలసదనంలో ఉన్న 27 మంది పిల్లలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ,ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్టతో కలిసి ఖమ్మం నగరంలో కావేరి రెస్టారెంట్‌లో డిన్నర్‌కు తీసుకొని వెళ్లారు. ఈ సందర్భంగా పిల్లలతో కలెక్టర్ సరదాగా గడిపారు. ఆనాథ అనే భావన తొలగించుకోవాలని, ఇతర పిల్లలతో సమానంగా అన్ని రంగాల్లో రాణించేందుకు అన్ని అవకాశాలు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం విద్యపై శ్రద్ధ పెట్టాలని, మనం ఇప్పుడే బాగా చదువుకుంటే మంచి స్థాయికి చేరుకొని ఆనందమైన జీవితం గడపవచ్చని, నిర్దేశించుకున్న లక్ష్యాలు సాధించవచ్చు అని కలెక్టర్ తెలిపారు.బాలల సదనంలో పిల్లలంతా గొప్ప స్థాయికి చేరుకునేందుకు అవసరమైన అన్ని రకాల సహాయ, సహకారాలు జిల్లా యంత్రాంగం అందజేస్తుందని తెలిపారు. చారిత్రాత్మక ప్రదేశాలు, చరిత్ర కలిగిన,విజ్ఞాన పరిశోధకమైన ప్రాంతాలు, ఆహ్లాదకరమైన విహారయాత్రల సౌకర్యాలకు కల్పిస్తామని మీకు ఎల్లవేళలా తోడుగా నిలుస్తామని పిల్లలకు కలెక్టర్ భరోసా కల్పించారు. అనంతరం రెస్టారెంట్‌లో పిల్లలతో కలిసి కలెక్టర్ భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె.రాంగోపాల్‌రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పండుగ రోజు నుంచి ప్రకాష్‌నగర్ బ్రిడ్జిపై రాకపోకలు :మంత్రి తుమ్మల




ఖమ్మం,అక్టోబర్ 10, ప్రభాతవార్త: దసరా పండుగ నుంచి ప్రకాష్‌నగర్ బ్రిడ్జి దగ్గర పాత లోలెవల్ క్యాజ్‌వే డైవర్షన్ రోడ్డు పనులు పూర్తి చేసి రాకపోకలు ప్రారంభించాలని ఆ దిశగా పనులను అక్టోబర్ 11 సాయంత్రం లోగా పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.గురువారం మంత్రి ఖమ్మం పట్టణంలోని 28వ డివిజన్ ప్రకాష్‌నగర్‌లో పర్యటించి టియుఎఫ్ఐడిసి నిధులు ఒక కోటి 90లక్షలతో చేపట్టిన స్ట్రామ్ వాటర్ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి పనులు త్వరగా నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మంత్రి ప్రకాష్‌నగర్ బ్రిడ్జి వద్ద జరుగుతున్న పునరుద్ధరణ పనులను పరిశీలించారు. మంత్రి తుమ్మల మాట్లాడుతూ వరదల కారణంగా దెబ్బతిన్న ప్రకాష్‌నగర్ బ్రిడ్జిని యథాస్థితికి తీసుకొని వచ్చేందుకు అప్పగించిన నిర్దేశిత గడువు 100రోజులలోగా పునరుద్ధరణ పనులు పూర్తి చేయాలన్నారు. ప్రజలకు రాకపోకలకు ఇబ్బందుల పరిష్కారం దృష్ట్యా ప్రకాష్‌నగర్ వద్ద ఉన్న పాత లోలెవల్ క్యాజ్‌వే డైవర్షన్ రోడ్డు పనుల్లో వేగం పెంచాలన్నారు. పనులు అక్టోబర్ 11లోగా పూర్తి చేసి పండుగ రోజు నుండి వాహనాల రాకపోకలు జరిగేలా చూడాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ,కార్పొరేటర్‌లు అర్అండ్‌బి డిఇ చంద్రశేఖర్, పాల్గొన్నారు.

## పోడు పట్టాలు మంజూరు పట్ల హర్షం



భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : భద్రాచలం ఐటిడిఏ అధికారులు ములకలపల్లి మండలం మంగలిగుట్ట, తిమ్మంపేట గ్రామాలకు చెందిన ఆదివాసీ రైతులకు చెందిన పోడు భూములకు పట్టాలు పంపిణీ చేయడం పట్ల ఆదివాసీ గిరిజన సంఘం భద్రాద్రికొత్తగూడెం ఇజిల్లా అధ్యక్షుడు గౌరి నాగేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. గురువారం ఐటిడిఏ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. తెలంగాణ ఆదివాసీ, గిరిజన సంఘం పోరాటం ఫలించిందని, 91 ఆదివాసీ రైతుల కుటుంబాలకు 291ఎకరాలు పోడు భూములకు పట్టాలు మంజూరు అయ్యాయని, ఈ సందర్భంగా ఐటిడిఏ పీవో బి.రాహుల్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. సమావేశంలో మాజీ సర్పంచ్ గౌరి లక్ష్మి, కాకర్ల సుధాకర్, శోభన్‌బాబు, వాడే కల, గణప సుమక్క, పెనుబల్లి ప్రసాద్, సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

## టేకులపల్లిలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు



టేకులపల్లి, ప్రభాతవార్త, అక్టోబర్ 10: టేకులపల్లి మండలంలోని టేకులపల్లి, బ్రహ్మంగారి వీధి, బస్టాండ్ సెంటర్, రామాలయం, మండలంలో పంచాయతీల్లో గురువారం సద్దుల బుతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సద్దుల బతుకమ్మ



వేడుకల్లో మహిళలు రంగు రంగుల పూలతో అలంకరణ చేసి బతుకమ్మలను పేర్చారు. టేకులపల్లిలో భారీగా మహిళలు పాల్గొని ప్రత్యేక పూజలను నిర్వహించారు.

## ప్రముఖ గ్రానైట్ వ్యాపారవేత్త కన్నుమూత



ఖమ్మం కార్పొరేషన్, అక్టోబర్ 10, ప్రభాతవార్త: నగరంలో బ్యాంక్ కాలనీ ఎన్‌టిఆర్ సర్కిల్ సమీపంలో సృజన అపార్ట్‌మెంట్ నందు ప్రముఖ గ్రానైట్ వ్యాపారవేత్త బొప్పన్న గాంధీ ( సూర్యప్రభాకర గాంధీ) గురువారం గుండె నొప్పితో చనిపోవడం జరిగింది. విషయం తెలుసుకున్న ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ రామబ్రహ్మం పూలమాల సమర్పించి శ్రద్ధాంజలి ఘటించారు.వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. వారితో పాటు 13వ డివిజన్ కార్పొరేటర్ కొత్తపల్లి నీరజ తదితరులు పాల్గొన్నారు.

## విజయనగర్ కాలనీలో సద్దుల బతుకమ్మ వేడుకలు



ఖమ్మం కల్చరల్,అక్టోబర్ 10, ప్రభాతవార్త: నగరంలో 56వ డివిజన్ విజయనగర్ కాలనీ శ్రీ షిరిడి సాయిబాబా మందిర ప్రాంగణంలో చివరిదైన తొమ్మిదో రోజును సద్దుల బతుకమ్మల వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళలందరూ తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చుకుని వచ్చారు. గౌరమ్మకు నువ్వులు, పెసర్లు, వేరుశెనగలు, బియ్యంతో చేసిన సత్తుపిండి,పెరుగన్నం, పులిహోరని భక్తిశ్రద్ధలతో అమ్మవారికి సమర్పించారు. మహిళలు చిన్నారులు భక్తి శ్రద్ధలతో తెలంగాణ సాంప్రదాయాలతో కోలాట నృత్యాలతో బతుకమ్మ ఆటలు ఆడారు. అనంతరం ప్రసాద వితరణ, బతుకమ్మల నిమజ్జన కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో మహిళలు, చిన్నారులు,కాలనీ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## మానసిక ఆరోగ్యంపై అవగాహన



బోనకల్, అక్టోబర్ 10, ప్రభాతవార్త: ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం పురస్కరించుకుని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బోనకల్‌లో మానసిక ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించారు. మండలంలోని గోవిందాపురం, ఆళ్లపాడు, చిరునోముల, జానకిపురం గ్రామాల్లో మానసిక ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పిహెచ్‌సి వైద్యులు స్రవంతి మాట్లాడుతూ మానసిక ఆరోగ్యం వృద్ధి చెందాలంటే రోజు కాసేపు ధ్యానం చేయాలన్నారు. బోనకల్ పిహెచ్‌సి, ఖమ్మం ఆస్పత్రుల్లో అందుబాటులో ఉన్న సేవలపై అవగాహన కల్పించారు. ప్రతిరోజు ఓపిలో మానసిక రుగ్మతల కోసం స్క్రీనింగ్ జరిపి అవసరమైన వారిని ప్రధాన ఆస్పత్రికి రిఫర్ చేసి వారికి ఉచితంగా వైద్యం అందించడం జరుగుతుందని చెప్పారు. అలాగే టెలిమానస్ 14416 సేవలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ శ్రీనివాసరావు, డా.కావ్య, సింధు, ప్రియాంక, సాయిలక్ష్మి, నర్సింగ్ సిబ్బంది ఉదయ్ శ్రీ, శివరాణి, ఎఎన్ఎంలు మేరీ, తిరుపతమ్మ, వెంకటేశ్వర్లు, బ్రీడింగ్ చెకర్ పాల్గొన్నారు.

## అర్హులైన పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు, రేషన్ కార్డులు ఇవ్వాలి




బోనకల్, అక్టోబర్ 10, ప్రభాతవార్త: ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో పంచాయతీ కార్యదర్శులు నిష్పక్షపాతంగా అర్హులైన పేదలను ఎంపిక చేయాలని ఎంపిడిఓ మిట్టపల్లి రవికుమార్‌కు, తహసీల్దార్ కార్యాలయ యుడిసి బొడ్డుపల్లి ఉపేందర్‌రావుకు సిపిఐ సమితి ఆధ్వర్యంలో గురువారం వినతి పత్రం అందజేశారు. సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్‌లతో కలిసి వినతి పత్రం అందజేశారు. గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం పూర్తిస్థాయిలో అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లు మంజూరు చేయలేదన్నారు. రేషన్ కార్డులు పంపిణీ చేయకపోవడంతో నిరుపేదలకు సబ్సిడీ బియ్యం, సంక్షేమ పథకాలను కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాపాలన ప్రభుత్వంలో రేషన్ కార్డుల దరఖాస్తులు తీసుకుంటామని చెప్పి నేటికీ ప్రక్రియ చేపట్ట లేదన్నారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో ఒక్కసారి ఇందిరమ్మ కమిటీలు, మరోసారి పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీలు, ఆశాలు ఎంపిక చేస్తారని, ప్రజలను గందరగోళ పరిస్థితులను సృష్టిస్తున్నాయని విమర్శించారు. గత ప్రభుత్వంలో మంజూరు చేసిన ఇండ్ల లబ్దిదారుల్లో నిజమైన అర్హులైన పేదలను ఎంపిక చేయాలని కోరారు. పంచాయతీ కార్యదర్శులు ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో నిష్పక్షపాతంగా అర్హులైన పేదలను ఎంపిక చేయాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో సిపిఐ సహాయ కార్యదర్శులు జక్కుల రామారావు, ఆకెన పవన్, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు ఏలూరి పూర్ణచందర్‌రావు, యంగల పెద్దరమేష్, తోటపల్లి ఆనందరావు, సిపిఐ నాయకులు వంగాల తిరుపతిరావు, కొంగర భాస్కరరావు, గుంపుల జయరాజు, బెజవాడ ధనమూర్తి ఉన్నారు.



# వెళ్లిరావమ్మ.. మళ్లీరావమ్మ

## చివరిరోజు ఆడిపాడి సందడి చేసిన ఆడపడుచులు
## ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు
## చెరువులు, వాగుల్లో నిమజ్జనాలు
## సందడిగా మారిన పల్లెలు, పట్టణాలు

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచే బతుకమ్మ సంబురాలు గురువారం రాత్రి జరిగిన సద్దుల బతుకమ్మ సంబురాలతో ముగిసింది... "చిత్తు.. చిత్తూల బొమ్మ శివుని ముద్దుల గుమ్మ... బంగారు బొమ్మ దొరికే ఈ వాడలోనా... బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో.." అంటూ మహిళలు ఆడిపాడి చివరి రోజు సందడి చేశారు. తొమ్మిది రోజులు కొలువుదీర్చిన బతుకమ్మ తల్లిని చివరిరోజు ఆడిపాడి నిమజ్జనం చేసి సాగనంపారు. తమను సల్లంగా చూడమ్మ... అంటూ పూజలు చేశారు. చివరిరోజు కావడంతో సాయంత్రం నుంచే వేడుకలు మొదలయ్యాయి.








# అత్యంత ఉత్సాహంతో సద్దులు

**- ఆనందోత్సాహంతో**

**సద్దుల బతుకమ్మ సంబురాలు**

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 10 :*

మణుగూరు మండలంలో సద్దుల బతుకమ్మ సంబురాలు గురువారం ఘనంగా జరుపుకున్నారు. రామ రామ రామ ఉయ్యాలో.. రామనే శ్రీరామ ఉయ్యాలో... శ్రీగౌరి నీ పూజ ఉయ్యాలో... చేయబోతినమ్మ ఉయ్యాలో... కాపాడు మమ్మేలు ఉయ్యాలో... శంకరా పార్వతి ఉయ్యాలో... శాంభవీ రాణివే ఉయ్యాలో... తల్లీ నిన్నేవుడు ఉయ్యాలో... ధ్యానించేదమ్మ ఉయ్యాలో... బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో... బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ మహిళలు సద్దుల బతుకమ్మ సంబురాలు ఆనందోత్సా వాల నడుమ జరుపుకున్నారు. పక్కనే ఉన్న చెరువులు, కుంటల్లో బతుకమ్మల నిమజ్జనం నిర్వహించారు. మణుగూరు మండలంలోని పీవీ కాలనీ, కూనవరం, ముత్యాలమ్మనగర్, సమితి సింగారం, కట్టుమల్లారం, పగిడేరు, చిక్కుడుగుంట, విప్పల సింగారం, గుట్టమల్లారం, విజయనగరం, సాంబాయి గూడెం, రామానుజవ రంతోపాటు మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని అన్ని గ్రామాల్లో మహిళలు అందమైన బతుకమ్మలతో తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు అద్దం పట్టేలా నూతన వస్త్రాలు ధరించి బతుకమ్మలను ఎత్తుకొని వచ్చి ఆయా ప్రాంతాల్లో ఒక్క చోట పెట్టి మహిళలు ఆడిపాడారు. ఆప్యాయత, అనురాగాల నడుమ బతుకమ్మలను చెరువు, కుంటలు, వాగుల్లో వదిలి పెట్టారు. అనంతరం ఒకరికొకరు తులసి ఆకులు, వక్కలు, సత్తుపిండి, బెల్లంతో కలిపిన మొక్కజొన్న పిండి ఇచ్చిపుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.







## సింగరేణి భూనిర్వాసితులకు ఉపాధి కల్పించాలి

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 10 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఎస్ఎంఎస్ ప్లాంటులో అదనపు కాంట్రాక్టు కార్మికులుగా సింగరేణి భూనిర్వాసితులకు ఉపాధి కల్పించాలని కోరుతూ గురువారం మణుగూరుకు చెందిన సామాజిక కార్యకర్త కర్నె బాబూరావు ఆధ్వర్యంలో కాంట్రాక్టర్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. సింగరేణి బొగ్గు గనుల కోసం భూములు కోల్పోయినటువంటి భూనిర్వాసితులకు ఉపాధి కల్పించాలని అందుకు చర్యలు చేపట్టాలని కాంట్రాక్టర్‌ను కోరినట్లు ఆయన తెలిపారు.

## సోలార్ విద్యుత్ ప్లాంటు కాంట్రాక్టు కార్మికులకు ప్రోత్సాహక బోనస్ అందజేయాలి

**- మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎంకు**

**ఇఫ్టూ నాయకుల వినతి**

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 10 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా సోలార్ విద్యుత్‌ప్లాంటు కాంట్రాక్టు కార్మికులకు ప్రత్యేక ప్రోత్సాహక బోనస్ రూ.5వేలు అందజేయాలని కోరుతూ గురువారం ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో ఏరియా ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇఫ్టూ నాయకులు ఆంగోత్ మంగీలాల్, చల్లా కాంతారావు, వెంకటేశ్వర్లు, కృష్ణ, దేవేందర్, సతీష్, ఈశ్వర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

*కరకగూడెం,ప్రభాతవార్త:*

ఒక్కేసి.. పువ్వేసి..చందమామ..ఒక్కజాములాయే చందమామ..ఒక్క జాములాయే చందమామ..రామరామరామ ఉయ్యాలో...రామనే శ్రీరామ ఉయ్యాలో అంటూ మహిళల పాటలతో సద్దుల బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి.కరకగూడెం మండల కేంద్రంలో బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి.రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలతో వందలాదిగా తరలివచ్చిన మహిళలు ఆటలు ఆడుతూ బతుకమ్మలు ఆడారు.చిన్నారులు ,మహిళల కోలాటాల నృత్యాలు ఆకట్టుకున్నాయి. అనంతరం స్థానిక చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.



## దోమ తెరల పంపిణీ

*కరకగూడెం,ప్రభాతవార్త:*



కరకగూడెం మండలంలోని వలసఆదివాసీ గ్రామం నీలాద్రిపేటకు చెందిన 70 మందికి దోమతెరలు పంపిణీ చేశారు.సికింద్రాబాద్ ప్రాణిక్ హీలింగ్ సంస్థ సభ్యులు షేక్ సోదుపాషా ఆధ్వర్యంలో కరకగూడెం ఎస్ఐ రాజేందర్ చేతుల మీదుగ గురువారం గిరిజనులకు దోమతెరలు అందజేశారు.

## వైభవంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

*అశ్వాపురం,అక్టోబర్10,ప్రభాతవార్త.*

మండలంలోని 24గ్రామ పంచాయతీలలో గురువారం సద్దుల బతుకమ్మ వేడుకలను మహిళలు,చిన్నారులు వైభవంగా నిర్వహించారు.గత బుధవారం ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమైన పూలపండుగ సంబురాలు గురువారం అటుకుల బతుకమ్మగా,శుక్రవారం ముద్దపప్పు బతుకమ్మగా,శనివారం నానె బియ్యం బతుకమ్మగా,ఆదివారం అట్ల బతుకమ్మగా,సోమవారం అలిగిన బతుకమ్మగా,మంగళవారం వేపకాయల బతుకమ్మగా,బుధవారం వెన్నముద్దల బతుకమ్మగా తొమ్మిదివ రోజు సద్దుల బతుకమ్మగా వివిధ అవతారాలతో గౌరమ్మ మహిళల నుండి ప్రత్యేకపూజలు అందుకుంది.ఎంగిలిపూల బతుకమ్మ రోజునుండి సద్దుల బతుకమ్మ రోజువరకు అన్నిగ్రామాలలో మహిళలు చిన్నారులు రాత్రివేళలో గౌరమ్మకు వివిధ రకాల బతుకమ్మలకు ప్రత్యేక పూజలు నిర్వహించి బతుకమ్మ పాటలు పాడుతూ ఎంతో ఉల్లాసంగా,ఉత్సాహంగా కాలం గడిపారు.చివరిరోజు సాయంత్రం నుండి కాంతివంతమైన వెలుతురులో మహిళలు కోలాటాలు బతుకమ్మ పాటలు పాడుతూ బతుకమ్మలను పారే నీటిలో నిమజ్జనం చేశారు.



## మొండికుంటలో రతన్ టాటాకు ఘన నివాళి

*అశ్వాపురం,అక్టోబర్10,ప్రభాతవార్త.*




విలువలతో కూడిన వ్యాపారం చేస్తూ,వ్యాపారం అంటే కేవలం ఆదాయం మాత్రమే కాదని,అభిమానం ఆత్మీయత అని నిరూపిస్తూ,భారతీయుల గుండెల్లో చెరగని ముద్రవేసిన గొప్ప వ్యాపారవేత్త,నిరాడంబరతకు నిలువెత్తు నిదర్శనమైన రతన్‌టాటా మృతి దేశానికి తీరనిలోటని మొండికుంట మెకానిక్‌లు పేర్కొన్నారు.గురువారం మొండికుంటలో రతన్‌టాటాకు ఘన నివాళి అర్పించారు.ఈ కార్యక్రమంలో మెకానిక్‌లు రాము,రాజశేఖర్ కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## అమ్మవారికి భక్తి శ్రద్ధలతో కుంకుమ పూజలు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం గ్రామంలో వెలసి ఉన్న శ్రీకనకదుర్గ దేవీ ఆలయంలో దేవీశరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా బుధవారం దుర్గాష్టమిని పురస్కరించుకుని ఆలయ ప్రాంగణంలో కుంకుమలతో పూజలు నిర్వహించారు. 150 కిలోల కుంకుమతో మహిళలు, భవానిలు, గ్రామస్తులు అమ్మవారికి కుంకుమ పూజా కార్యక్రమం నిర్వహించారు. ఆలయ అర్చకుడు ఆరుట్ల రాజగోపాలాచార్యులు ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో కుంకుమపూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఆలయ అధ్యక్షుడు వీరరాఘవరెడ్డి అప్పలరెడ్డి, తాతారావు, శివరావు, వెంకటరమణారెడ్డి, నరేందర్, శ్రీనివాసరెడ్డి, సరోజ, శ్యామల, లక్ష్మి, సుధ, హరిబాబు, సుధాకర్‌రెడ్డి, అంజిరెడ్డి, పలువురు గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీదేవీశరన్నవరాత్రి మహోత్సవాలు



సారపాక, (ప్రభాతవార్త :

బూర్గంపహాడ్ మండలం సారపాక సాకేతపురి వర్తక సంఘం ఆధ్వర్యంలో శ్రీదేవీ 19వ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గురువారం అమ్మవారిని దుర్గాదేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భద్రాచలం, సారపాక మహిళలచే సుందరకాండ పారాయణం, సాయంకాలం 6 గంటల నుంచి 8 గంటల వరకు లలిత, విష్ణు, సహస్రనామ స్తోత్ర పారాయణం, దుర్గామాతకు సహస్ర నామాలతో పూజా కార్యక్రమం, అనంతరం తీర్థ ప్రసాద వితరణ నిర్వహించారు. అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొన్నారు. శుక్రవారం మహిషాసురమర్దిని అవతార సందర్భంగా అమ్మవారి మండపం వద్ద అమ్మవారికి పడిపూజ, అనంతరం మాల ధారణ చేసిన భక్తులకు అల్పాహారం నిర్వహించనున్నట్లు తెలియజేశారు.

## మానవత్వం చాటుకున్న చేయూత ట్రస్ట్



బూర్గంపహాడ్, (ప్రభాతవార్త :

బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని గౌతమిపురం కాలనీకు చెందిన పున్నమ్మ అనే నిరుపేద కుటుంబానికి చెందిన మహిళకు గురువారం చేయూత ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.4వేల అందజేశారు. ఆసుపత్రిలో ఉన్న సమయంలో చేయూత ట్రస్ట్ సభ్యుడు రిటైర్డ్ ఏఎస్సై సత్యనారాయణ రూ.3వేలు అందించి మానవత్వం చాటుకున్నారు. విద్య, వైద్యం రంగాలను ఎంచుకుని నిరుపేద కుటుంబానికి చెందిన వారికి చేయూత ట్రస్ట్ ఆర్థిక సహాయాన్ని అందించి అండగా నిలబడుతుందని పలువురు అన్నారు. ఆర్థిక సహాయాన్ని అందించిన వారికి పున్నమ్మ కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ కైపు లక్ష్మీనారాయణరెడ్డి, వైస్ చైర్మన్ కే.నాగిరెడ్డి, సెక్రటరి జక్కిరెడ్డి మల్లారెడ్డి, కోశాధికారి పుట్టి రాజేష్, సహాయ కోశాధికారి గాది నర్సిరెడ్డి, గౌరవ అధ్యక్షుడు కే.వెంకటేశ్వర్లు, సభ్యులు బిజ్జం వెంకటరామిరెడ్డి, శెనగ మల్లేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామానికి ఐటీసీ ఉద్యోగుల చేయూత



బూర్గంపహాడ్, (ప్రభాతవార్త :

బూర్గంపహాడ్ మండల పరిధిలోని నాగినేనిప్రోలు పంచాయతీకి చెందిన స్థానిక ఐటీసీ ఉద్యోగులు గ్రామంలోని దేవాలయాలకు గురువారం రధాన్ని అందించారు. గ్రామానికి సామాజికంగా తోడ్పాటు అందిస్తూ, చేయూతగా మేము సైతం అంటూ ముందడుగు వేస్తున్నారు. గతంలో బస్టాండ్ కూడలిలో ప్రయాణికుల సౌకర్యార్థం అధునాతనమైన బస్టాప్ నిర్మాణం, అలాగే గ్రామంలోని అసువులు బాసిన ఎందరో అభాగ్యుల అవసరానికి ఫ్రీజర్ బాక్స్ తో పాటు నూతనంగా గ్రామంలోని దేవాలయాల్లో దైవ కార్యక్రమాలు నిర్వహించిన సమయాల్లో ఆధ్యాత్మిక ఊరేగింపు కార్యక్రమాలకు ఉపయోగపడేలా రధాన్ని అందించారు. ఐటీసీ ఉద్యోగులు మాట్లాడుతూ ... సామాజిక సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో గ్రామ అవసరాల నిమిత్తం తమ సహకారం అందిస్తామని పేర్కొన్నారు. గ్రామానికి, గ్రామ ప్రజలకు ఉపయోగపడేలా ముందుకు సాగుతామని తెలియజేశారు. గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## ఏకగ్రీవంగా టీఎన్జీవోస్ యూనిట్ ఎన్నిక

కామేపల్లి, అక్టోబర్ 10 (ప్రభాతవార్త:

జిల్లా అడహక్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం కామేపల్లి, సింగరేణి, రఘునాథపాలెం మండలాల టీఎన్జీవోస్ యూనిట్ ఎన్నికలు జరిగాయి. ప్రతిష్టాత్మకంగా జరిగిన యూనిట్ ఎన్నికలకు గుమ్మడి మల్లయ్య ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. ఈ ఎన్నికలలో సింగిల్ సెట్నామినేషన్లు రావడంతో కార్యవర్గం ఎన్నిక మొత్తం ఏకగ్రీవమైందని ఎన్నికల అధికారి ప్రకటించారు. యూనిట్ అధ్యక్షునిగా మెట్ట వీరయ్య, జనరల్ కార్యదర్శిగా జాబిశెట్టి శ్రీనివాసరావు, కోశాధికారిగా మహమ్మద్ ఫజల్లతో పాటు మరో 12మంది సభ్యులు ఏకగ్రీవంగా ఎనికైయ్యారు. ఈ కమిటటీ పదవీకాలం 3సంవత్సరాలు పాటు కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో కన్వీనర్ కొణిదెల శ్రీనివాస్, సభ్యులు జడ్ఎస్ జయపాల్, విజయకుమార్, కొమరగిరి దుర్గాప్రసాద్, జిల్లా నాయకులు సగ్గుర్తి ప్రకాశరావు, గుంటుపల్లి శ్రీనివాస్, రమేష్, వైరా యూనిట్ అధ్యక్షులు ప్రవీణ్, రఘునాథపాలెం యూనిట్ సభ్యులు నాయకులు పాల్గొన్నారు.

**– నూతన కమిటీని అభినందించిన టీఎన్జీవోస్ జిల్లా నేతలు:**

ఏకగ్రీవంగా ఎన్నికైన రఘునాథపాలెం యూనిట్ నూతన కమిటీ సభ్యులను జిల్లా కన్వీనర్ కొణిదెల శ్రీనివాస్ నూతనంగా ఎన్నికైన వారిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ... సంఘ బాధ్యులు ఉద్యోగులు సమైక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. ప్రతి నాయకుడు ఉద్యోగుల సమస్యల పట్ల అవగాహన కలిగి ఉండాలని వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని కోరారు. ప్రతి ఉద్యోగి సంఘం ఉన్నతి కోసం పాటుపడాలని అన్నారు. అదే విధంగా జిల్లా స్థాయిలో ఎదురయ్యే సమస్యలను తమ దృష్టికి రాష్ట్ర స్థాయిలోని సమస్యలను కేంద్ర సంఘం దృష్టికి తీసుకురావాలని సూచించారు.

## కుమారుని జ్ఞాపకార్థం అన్నదానం



కామేపల్లి, అక్టోబర్ 10 (ప్రభాతవార్త:

కామేపల్లి మండలం పండితాపురం డీబీ సెంటర్లో గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. షేక్ పాషా తన కుమారుడు ఉస్మాన్పాషా జ్ఞాపకార్థం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య, తెలంగాణ పీసీసీ ప్రధాన కార్యదర్శి రామ్రెడ్డి గోపాల్రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, మాజీ ఎంపిటిసి నల్లమోతు లక్ష్మయ్య, మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు అనురాధ, మండల యువజన కాంగ్రెస్ నాయకులు దొడ్డ వేణు, డీబీ సెంటర్ యువజనులు పాల్గొన్నారు. తొలుత పూజలు నిర్వహించారు.

## దివ్యాంగులకు సహాయ ఉపకరణాల ఎంపిక



భద్రాచలంటౌన్, (ప్రభాతవార్త :

జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆధ్వర్యంలో ఆర్టిఫిషియల్ లింబ్ మాన్యుఫాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారి సహకారంతో జిల్లా నందు నాలుగు రోజులు దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు ఎంపిక కార్యక్రమంలో గురువారం మండల పరిషత్ కార్యాలయంలో శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో 126 మంది దివ్యాంగులకు బ్యాటరీ ట్రై సైకిల్స్, ట్రై సికల్స్, వీల్చైర్స్, వినికిడి యంత్రాలు, అంధుల చేతికర్రలు, కృత్రిమ అవయవాలు, చంకకర్రలు కొరకు ఎంపిక చేశారు. ఈ సహాయ ఉపకరణాలు అలింకో నుంచి అందిన వెంటనే పంపిణీ చేయను న్నారు. శిబిరానికి హాజరు కాలేని దివ్యాంగులు నేడు (శుక్రవారం) ఐటీడీఏ ఎస్ కార్యాలయం పాల్వంచ నందు జరిగే దివ్యాంగుల ఎంపిక శిబిరానికి హాజరు కావచ్చునని ప్రత్యేకాధికారి తెలియజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, సీడీపీవో నవ్యశ్రీ, అలింకో సిబ్బంది రష్మి, రంజాన్శెట్టి, అభిషేక్ ద్వివేది, సూపర్వైజర్స్ సౌమ్య, అనసూర్య, రాజేశ్వరి, వరప్రసాద్. నరేష్, ప్రవీణ్, అంగన్వాడీ టీచర్లు, దివ్యాంగులు పాల్గొన్నారు.

# ఇల్లెందు వార్త

## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## సింగరేణి ఉజ్వల భవిష్యత్తుకు ఉద్యోగులదే కీలక పాత్ర



ఇల్లెందు అర్బన్, (ప్రభాతవార్త:

సింగరేణి ఉజ్వల భవిష్యత్తుకు సింగరేణి ఉద్యోగులే కీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఏరియా జీఎం జాన్.ఆనంద్ తెలిపారు. గురువారం ఇల్లెందు ఏరియాలోని జేకే ఉపరితలగని ఆవరణలో ఏర్పాటు చేసిన ఉజ్వల సింగరేణి-ఉద్యోగుల పాత్ర అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో సింగరేణి అభివృద్ధికి సంస్థ, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టబోయే కార్యక్రమాలను, నూతన పద్ధతులను మిషనరీ, చేపట్టాల్సిన కార్యక్రమాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేవలం సింగరేణి ఉద్యోగులే కాకుండా తాత్కాలిక కార్మికులకు సైతం అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. సింగరేణి సంస్థ ఉత్పత్తి,



ఉత్పాదకత, సింగరేణిలో వాడుకలో ఉన్న మిషనరీ పనితీరు, ఉత్పత్తి వ్యయం, కంపెనీ భవిష్యత్తు, ప్రణాళికలు, కార్మికులకు సంస్థ నుంచి అం దు తు న్న సంక్షేమ కార్యక్రమాలు, ఆర్థిక సంవత్సరంలో సంస్థ లక్ష్యాల ను అధిగమించేందుకు కార్యాచరణ రూపొందించడం, నూతన గనులు, సోలార్విద్యుత్తు, పంప్ స్టోర్ పవర్ ప్లాంట్ అరత వ్యాపార, విస్తరణ అంశాలపై ఉద్యోగులకు, ఒప్పంద కార్మికులకు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం అందరికీ భజనాలను సైతం ఏర్పాటు చేశారు. అనంతరం ఎమ్మెల్యే కోరం కనకయ్యను మర్యాద పూర్వకంగా శాలువా, జ్ఞాపికతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్ర మంలో ఎస్వోటూజీఎం బొల్లం వెంకటేశ్వర్లు, అధికారులు శివప్రసాద్, గిరిధరరావు, కృష్ణమోహన్; పూర్ణచందర్, మోహన్రావు, రవికుమార్, సుధాకర్, ధనుంజయ్రెడ్డి, దిలీప్కుమార్ గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు కె.సారయ్య, నజీర్ అహ్మద్, జె.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఎంబీబీఎస్ విద్యార్థినికి చదువుకై వితరణ

గుండాల, (ప్రభాతవార్త:



గుండాల మండలం పాలగూడెంకు చెందిన వజ్జ వీరకుమారి ఇటీవల నీట్ ఫలితాలలో ఎంబీబీఎస్ సీటు సాధించిన విషయం విధితమే. విద్యార్థిని పేదకుటుంబానికి చెందినది కావడంతో విద్యార్థిని చదువులకై ఇందిరాగాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ హైదరాబాద్ జనరల్ మేనేజర్ గంగావత్ వెంకన్న (గార్ల-బయ్యారం) విద్యార్థిని మొదటి సంవత్సరంను కావాల్సిన పుస్తకాలను, ఎక్విప్మెంట్ను అందిస్తానని తెలిపారు. గురువారం వీరకుమారి కుటుంబాన్ని నేరుగా కలుసుకుని వారితో కాసేపు మాట్లాడారు. పేద కుటుంబానికి చెందిన వీరకుమారి తన అకుంఠిత దీక్షతో నీట్లో ఉచిత సీటును సాధించడం గొప్పవిషయమన్నారు. వీరకుమారి చదువులకై మరికొందరు దాతలు ముందుకొస్తే తన చదువును పూర్తి చేయడమే కాకుండా ఎంతో మంది పేదవారికి సహాయం అందిస్తుందని తెలిపారు.

# మెడికల్ షాపు ముసుగులో ఎంబిబియస్ వైద్యం..?

## -ఫార్మాసిస్టులా...? వైద్యులా...? -మండలపల్లిలో మితిమీరుతున్న మెడికల్ షాపులు
## -కనిపించేది మెడికల్ షాపు - లోపల కార్పోరేట్ వైద్యం-పట్టించుకోని జిల్లా అధికారులు

**ముడుపులు దండుకుంటున్న వైనం**

*దమ్మపేట రూరల్, ప్రభాతవార్త :*
ఇక్కడ వైద్యుడు అతడే...ఫార్మాసిస్టు అతడే... కానీ ఎటువంటి విద్యాప్రమాణాలతో కూడిన సర్టిఫికెట్లు మాత్రం ఉండవు. మెడికల్ మాఫియా రోజు రోజుకు పెచ్చుమీరుతుంది. ఫార్మాసిస్టులు కాని వారు వైద్యులు ఎలా అవుతారు...? లేదా వైద్యులు ఐన వారు ఫార్మాసిస్టులు ఎలా అవుతారు...? అసలు ఇక్కడ ఉన్న వారు ఫార్మాసిస్టులా..? లేక వైద్యులా...? వైద్యులైతే ఏ స్థాయి వైద్యులు..? అనే సందేహాలు మండలపల్లి ప్రజలను నిత్యం వేదిస్తున్నాయి. వచ్చే రోగం ఒకటైతే దానికి రెండింతల భయాన్ని చేగూర్చి రోగికి లేనిపోని అనుమానాలు రేకిత్తిస్తూ డబ్బులు దండుకోవడంలో ఇకరిని మించి మరొకరు పోటీ పడుతున్నారని స్థానిక మండలపల్లి ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. కొందరు సామాజిక సేవ పట్ల భాద్యత తీసుకొని ఈ అరాచకాలపై జిల్లా స్థాయి వైద్యాధికారులకు ఫిర్యాదులు చేసినా గానీ ముడుపుల మత్తులో ఉన్న అధికారులు చూసీ చూడనట్లు ఉదాసీనతగా వ్యవహరిస్తుండటంపై స్థానికులు అనేక విమర్శలు చేస్తున్నారు. అసలు మెడికల్ షాపులు ఎవరికి ఇవ్వాలి..? అర్హతలు ఏమి ఉండాలి..? గ్రామానికి ఎంతమేరకు ఇవ్వాలి...? ఒక్కో మెడికల్ షాపుకు మరొక షాపుకు కనీసం ఎంత దూరం పరిమితి ఉండాలి..? మెడికల్ షాపుకు కావాలసిన భౌతిక పరిస్థితితులు ఏంటి...? షాపు లో మందులు ఎవరు అమ్మాలి...? వారికి అర్హత ఏమిటి..? వారి డ్రస్ కోడ్ ఏమిటి...? కనీసం జాగ్రత్తలు పాటించకుండా విచ్చలవిడిగా మందుల దుకాణాలు మండలపల్లిలో వెలిశాయి. చివరికి బోనుకొట్టు (డబ్బాకొట్టు) సైతం మందుల షాపులు పెడుతున్నారంటే ప్రజల ప్రాణాలతో పనిలేదు. నిబంధనలతో పనిలేదు. ముందు భాగంలో మందులషాపు అని బోర్డులు పెట్టి వెనకల వైపు కార్పోరేట్ వైద్యం అందించడంపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఒక ఆర్ఎంపి వైద్య సేవలు చేయాలంటే వాస్తవంగా ప్రధమ చికిత్సా కేంద్రం అని బోర్డు పెట్టుకొని , ఎటువంటి సిలేన్ బాటిల్స్ గానీ, హై యాంటిబయాటిక్స్ గానీ వాడకుండా ప్రధమంగా చికిత్స అందించాల్సి ఉంటుంది. కానీ ఇందుకు విరుద్ధంగా ఏకంగా కార్పోరేట్ స్థాయిలో వైద్యసేవలు అందిస్తూ పడకలను కూడా ఏర్పాటు చేస్తున్నారు. వీరికి అను సంధానంగా రక్తపరిక్షా కేంద్రాలు సహజంగా ఉంటాయి. రోగి ఎంత పేదవాడైన పర్వాలేదు. పొరపాటున జ్వరంతో మందులషాపు కి వెళితే మంచాన పడుకోబెట్టాల్సిందే.. ఆ రోగికి లేనిపోని వ్యాదుల పేర్లు చెప్పి ముందుగా రక్తపరిక్షలనుండి డబ్బులు పిండటం ప్రారంభించి చివరికి మందులలో కూడా కమీషన్లు రాబట్టి, ఆతర్వాత వైద్యం చేసినందుకు కూడా ఎంత ఇవ్వగలవు అంటూ మొత్తం గా ఆరోగికి ఉన్న రక్తాన్ని మొత్తం పీల్చి వదిలే పరిస్థితిలు ఉన్నాయంటూ కొందరు బాదితులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కాలంలో ఓ రోగి కి మూడు రోజులపాటు జ్వరం రావడంతో దగ్గరలో ఉన్న ఓ ఘరానా (ఎంబిబిఎస్ ) ఆర్ఎంపి వద్దకు వెళ్లగా అతను చేసిన వైద్య పరిక్షలు, ఇచ్చిన యాంటిబయాటిక్స్ అంతా ఇంత కావని, ఇప్పటికీ కూడా జ్వరం తగ్గలేదు గానీ దాదాపుగా 20 నుండి 25 వేల వరకు ఖర్చులు అయ్యాయని లబోదిబో మంటూ ఆవేధన వ్యక్తం చేశాడు. ప్రధానంగా రాష్ట్ర హైవే కి( ఖమ్మం నుండి రాజమండ్రి ) మండలపల్లి వద్ద రోడ్డుకు ఆనుకొని ఒక బోనుకొట్టులో ఉన్న మందుల షాపు వలన అటు రోడ్డుపై వెళ్ళే వాహనదారులు అనేక ఇబ్బంధులు పడుతున్నట్లు తెలిపారు. ఇక్కడ మందుల షాపు కు లేదా వైధ్యానికి వచ్చే రోగులు తమ ద్విచక్రవాహనాలను రోడ్డుకు దగ్గరలో ఉంచడం వలన సత్తుపల్లి వైపునుండి , లేదా అశ్వారావుపేట వైపు నుండి వచ్చే పెద్దపెద్ద వాహనాలు కనిపించడం లేదన్నారు. దాని వలన గత రెండు రోజులక్రితం జంక్షన్ లో పెద్ద ప్రమాదం కూడా జరిగిందని స్థానికులు కొందరు వాపోతున్నారు. ఇప్పటికైనా జిల్లా వైద్యాధికారులు, డ్రగ్ ఇనస్పెక్టరు, స్పందించి సరైన చర్యలు తీసుకుంటారో లేక ముడుపులు వస్తున్నాయి కదా.. రెండు రోజులు వార్తలు రాసుకొని మాట్లాడరులే అనుకుంటారో...? వేచి చూడాలి మరి.

# 108 బిందెలతో గాయత్రీ అమ్మవారి చరణ పాదుకలకు జలాభిషేకం

*దమ్మపేట రూరల్, ప్రభాతవార్త :*
స్థానిక పట్టణ కేంద్రంలో ఉన్న గాయత్రీ ఆశ్రమంలో దేవి శరన్నవరాత్ర ఉత్సవాలలో భాగంగా దుర్గాష్టమి పర్వదినం రోజున అమ్మవారు శ్రీ మహాదుర్గా దేవి అలంకరణలో భక్తులకు ధర్శనమిచ్చారు. ఆశ్రమ వ్యవస్థాపకులు పూజ్యశ్రీ మూర్తిజీ చేత అమ్మ వారికి ప్రత్యేక పూజలు, హోమములు గావించారు. అమ్మవారి చరణ పాదుకలుకు మహిళలచే 108 బిందెలతో జలాభిషేకం గావించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా వ్యవస్థాపకులు మూర్తిజీ మాట్లాడుతూ ప్రజలలో భక్తి భావం చాలా వరకు తగ్గుముఖం పట్టిందని అన్నారు. ఇటువంటి అనార్ధాల వలన గతంలో ఎన్నో ప్రళయాలు, అంటువ్యాధులు వంటి (కరోనా) వి ప్రపంచ వ్యాప్తంగా వ్యాపించడం, వర్షాలకు పట్టణాలు నీటమునగడం వంటి ఎన్నో భీబత్స వాతావరణ పరిస్థితులను గమనించామ న్నారు. ప్రతి మానవుడు ఆధ్యాత్మిక చింతన వైపు దృష్టి కేంద్రీకరించాలని అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా మహిళలు అమ్మవారికి ప్రత్యేక సేవలు చేయాలని, దాని వలన ప్రతి గృహము





ఆనంద మయంగా ఉంటుందని, దాని వలన ఆ గృహము సుఖశాంతులతో వర్ధిల్లే అవకాశం ఉంటుంద న్నారు. నవరాత్రి ఉత్సవాలు మొదలుకొని గాయత్రీ ఆశ్రమంలో ప్రతి నిత్యం ప్రత్యేక పూజలు, హోమాలు జరుగుచున్నాయన్నారు. గాయత్రీ ఆశ్రమంలో కోరిన కోర్కెలు తీర్చే ఇష్టదైవం అమ్మవారు కొలువై ఉన్నారని, దత్తావతార మూర్తులైన త్రిమూర్తి స్వరూపాలుగా ఉన్న వృక్షాలకు ప్రతి రోజు ఏక కాలంలో 27 ప్రదక్షిణలు చేసి దత్త గురువు దేవులను అత్యంత భక్తి శ్రద్ధలతో పూజించిన వారికి తమ తమ కోర్కెలు తీర్చే అవకాశాలున్నాయని తెలిపారు. అలా చేసినవారికి నిజ జీవితంలో ఉద్యోగ అవకాశాలు, వివాహాలు, శుభకార్యాలు, నూతన గృహసిద్ధి, వస్తు వాహన సంకల్పం వంటివి ఎన్నో నిదర్శనాలు అమ్మవారి ఆశ్రమ ప్రాంగణంలో జరిగాయని భక్తులు చర్చించుకుంటున్నారు.

**బతుకమ్మ ఉత్సవాలకు తరలి వెళుతున్న మహిళలు :.**

స్థానికంగా ఉన్న దారా మల్లిఖార్జునరావు షాపింగ్ కాంప్లెక్స్ ఆవరణ వద్ద ఏర్పాటు చేసిన దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. తొమ్మిదవ రోజు సందర్భంగా సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. బతుకమ్మలు పేర్చి ఆటపాటలతో అల్లార్చిన మహిళకు , దమ్మపేటలయన్స్ క్లబ్, వాసవిక్లబ్ దమ్మపేట, పాల్వంచ కు చెందిన దారా నరసింహారావు దంపతులచే బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి 2వేల పదహార్లు, రెండవ బహుమతి 1500 రూపాయలు, మూడవ బహుమతి 1000 రూపాయలు మహిళకు అందించారు. అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




**అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి**

## విద్యుత్ ప్లాంట్ ప్రారంభోత్సవానికి మంత్రి తుమ్మలకు ఆహ్వానం



*దమ్మపేట,ఏజెన్సీ,అక్టోబర్,10,ప్రభాతవార్త*
;అశ్వారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీలో నూతనంగా నిర్మించిన విద్యుత్ ప్లాంట్ ప్రారంభోత్సవానికి వ్యవసాయ శాఖ మంత్రి తమ్మల నాగేశ్వరావును అశ్వారావు పేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పామాయిల్ రైతులతో గురువారం గండుగులపల్లి లోని మంత్రి తమ్మల నివాసానికి వెళ్ళి ఆహ్వాన పత్రికను అందించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ అశ్వారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీలో విద్యుత్ ప్లాంట్ పనులు పూర్తి అయ్యాయని ఈనెల 12 తేది విజయదశమి రోజున ప్రారంభిస్తున్నట్టు తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి వ్యవసాయ శాఖ మంత్రి తమ్మల నాగేశ్వరావును ఆహ్వానించటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి పామాయిల్ రైతులు అందరు హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘ అధ్యక్షుడు ఆలపాటి రామచంద్ర ప్రసాద్, డివిజనల్ మేనేజర్ బాలకృష్ణ, శ్రీకాంత్ రెడ్డి, కొయ్యల అచ్యుతరావు, కె. వి. సత్యనారాయణ, కాసాని నాగ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.....



*దమ్మపేట,ఏజెన్సీ,అక్టోబర్,10,ప్రభాతవార్త*
;దమ్మపేట ప్రాజెక్ట్ మల్లారం సెక్టార్ ప్రాజెక్ట్ ఆధికారిణి హేమసత్య, సూపర్వైజర్ సాలమ్మ అధ్వర్యంలో దమ్మపేట అర్బన్ పాఠశాలలో బతుకమ్మ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. విజయదశమి సందర్బంగా తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే బతుకమ్మ వేడుకలను జరుపుకున్నారు. ప్రకృతి వడిలో విరివిగా పూసే తంగేడు, గన్నేరు, అడవి చామంతి, జీల్లేడు పువులు వంటి పూలతో బతుకమ్మను తీర్చిదిద్ది బతుకమ్మ పుట్టుపుర్వోత్తరాలు తెలిపే పాటలతో పాటు బతుకమ్మ బతుకమ్మ... ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో... అంటు పాడుతూ అంగన్వాడి టిచర్లు అడారు. ఈకార్యక్ర మంలో టిచర్ సుమతి, కొత్తపేట వన్ టిచర్ గోళ్ళ సీతారావమ్మ, బేగం, లక్ష్మి, స్రవంతి, అలివేలు, ద్రౌపతి, తదితం పాల్గొన్నారు.

## గాంధీబొమ్మ సెంటర్‌లో భక్తులకు అన్నదానం

*దమ్మపేట, అక్టోబర్ 10 ప్రభాతవార్త:*
మండల కేంద్రం దమ్మపేటలో గాంధీబొమ్మసెంటర్ దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గురువారం అమ్మవారి సన్నిధిలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ క్రమంలో అమ్మవారిని దుర్గాదేవిగా అలంకరంచగా భక్తులు అనే మంది అమ్మవారిని దర్శించుకున్నారు. కాగా మండపం వద్ద సామూహిక కుంకుమ పూజలు, లలిత సహస్రపారాయణాలు, నీరాజన మంత్రపుష్పములు తదితర పూజా కార్యక్రమాలను ఘనంగా జరిపారు. మద్యాహ్నం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో అనేక మంది భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. సాయంత్రం మహిళలు, యువత, చిన్నారులు పలు రకాల పూలతో



బతుకమ్మలను ఆకర్షణీయంగా తయారు చేసుకొని తీసుకువచ్చి వాటివద్ద ఆడిపాడారు. అనంతరం భక్తిప్రక్తులతో బతుకమ్మలను చెరువుల్లో నిమజ్జనం



చేశారు. ఈ కార్యక్రమంలో దారా ప్రసాద్, సత్తిబాబు, దారా మల్లిఖార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియంత్రణలో ప్రజలు సహకరించాలి... 3పార్కింగ్ స్థలాలు గుర్తింపు... 150మందికి పైన పోలీస్ సిబ్బంది...



కారేపల్లి,అక్టోబర్ 10,, ప్రభాతవార్త :

దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని కోట మైసమ్మ తల్లి దేవాలయంలో ఈ నెల 12వ తేదీ నుంచి జరిగే జాతర ఉత్సవాలలో ట్రాఫిక్ నియంత్రణకు ప్రజలు సహకరించాలని. ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విస్తృతమైన చర్యలు చేపట్టామని కారేపల్లి రూరల్ సీఐ తిరుపతిరెడ్డి, ఎస్సై ఎన్ రాజారాంలు పేర్కొన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో గురువారం విలేకరులతో మాట్లాడుతూ.... జాతర పర్యవేక్షణలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామని 150మందికి పైగా పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఖమ్మం నుంచి ఇల్లందు వెళ్ళే సాధారణ ప్రజల వాహనాలు రఘునాథపాలెం, కామేపల్లి, కారేపల్లి క్రాస్ గాంధీనగర్, సీతారాంపురం, లలితాపురం మీదుగా వెళ్ళాలని సూచించారు. అదే విధంగా ఇల్లందు నుండి ఖమ్మం వెళ్ళే వాహనదారులు లలితాపురం , గాంధీనగర్, సీతారాంపురం, కారేపల్లి క్రాస్, కామేపల్లి, రఘునాథపాలెం మీదుగా ఖమ్మం వెళ్ళాలని తెలిపారు. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని ట్రాఫిక్ అంతరాయం లేకుండా సజావుగా కొనసాగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని అన్నారు. వాహనదారులకు కేటాయించబడిన పార్కింగ్ ప్రాంతాలలో మాత్రమే వాహనాలను పార్కింగ్ చేయాలని,బంధనలు అతిక్రమించిన వాహనదారులకు రూ. 1000లు జరిమాన విధించడం జరుగుతుందని తెలిపారు. కారేపల్లి, ఇల్లందు మీదుగా కోట మైసమ్మ తల్లి జాతరకు వచ్చే వాహనదారులు పోలంపల్లి క్రాస్ రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన ఎ బ్లాక్ పార్కింగ్ వద్ద లారీలు, ట్రాక్టర్లు, బస్సులు, కార్లను పార్కింగ్ చేసుకోవాలన్నారు. గాదెపాడు, గాంధీనగర్, సీతారాంపురం నుండి వచ్చే భక్తులు ఇల్లందు నుంచి లలితాపురం, ఓపెన్ కాస్ట్ రోడ్డు మీదుగా పోలంపల్లి పార్కింగ్ స్థలానికి చేరుకొని వాహనాలను పార్కింగ్ చేయాల్సి ఉంటుందన్నారు. ఆటోల పార్కింగ్ కోసం బి బ్లాక్‌లో పార్కింగ్ చేయాలన్నారు. సి బ్లాక్ పార్కింగ్ స్థలం ద్విచక్ర వాహనాలకు కేటాయించినట్లు తెలిపారు. ప్రజలు తిరుగు ప్రయాణంలో ఏ బ్లాక్, బి బ్లాక్ పార్కింగ్ వాహనాలు తిరుగు ప్రయాణంలో సోలార్ ప్లాంట్ యొక్క మెయిన్ గేట్ వద్ద ఉంటుంది. అదే విధంగా సోలారన ప్లాంట్ నుండి భాగ్యనగర్‌తండా వరకు రోడ్డును డివైడర్‌గా ఏర్పాటు చేశాము. డివైడర్‌ను దాటివెళ్ళిన వాహనాలపై జరిమానా విధించబడుతుందని తెలిపారు.

## దుర్గామాత మండపం వద్ద మహా అన్నదానం

కారేపల్లి,అక్టోబర్ 10, ప్రభాతవార్త :



మండల పరిధిలోని బాజు మల్లాయిగూడెం రామాలయంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపం వద్ద గురువారం మహా అన్నదానం నిర్వహించారు. శరన్నవరాత్రులలో భాగంగా కారేపల్లి క్రాస్ రోడ్, శివాలయం, మాదారం రామాలయం, కారేపల్లి పెద్దమ్మ దేవాలయం, లింగం బంజర, పేరుపల్లిలో ఏర్పాటు చేసిన మండపాలలో దుర్గామాత వివిధ అలంకారాలలో గురువారం భక్తులకు దర్శనమిచ్చింది. స్థానిక ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో గ్రామస్తులు పెద్దఎత్తున దుర్గామాత మండపాల వద్దకు తరలివచ్చి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు.

## ప్రకృతిని పూజించే పవిత్రమైన పండుగ బతుకమ్మ



కారేపల్లి, అక్టోబర్ 10, ప్రభాతవార్త :

సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతిరూపం ప్రకృతి పండుగైన చివరిరోజు సద్దుల బతుకమ్మ వేడుకలు కారేపల్లి పెద్దచెరువు ఆవరణలో ఘనంగా నిర్వహించారు. 8వ రోజు గురువారం సాయంత్రం అట్టహాసంగా ఘనంగా నిర్వహించిన బతుకమ్మ వేడుకలలో మహిళలంతా కలిసి మెలసి ఆడి చూపరులను ఉత్తేజపరిచారు. 9రోజుల పాటు గౌరమ్మను



కొలుచుకుంటూ బతుకమ్మలు పేర్చి ఆడుతూ, పాడుతూ మహిళలు సంబురంగా నిర్వహించుకున్న సద్దుల బతుకమ్మ రోజు తీరొక్క పూలతో అత్యంత భక్తి శ్రద్దలతో బతుకమ్మలను పేర్చి వాటి చుట్టూ తిరుగుతూ బతుకమ్మ... బతుకమ్మ ఉయ్యాలో.... బంగారు బతుకమ్మ ఉయ్యాలో... అంటూ ఆట పాటలతో సందడి చేశారు. కాగా సద్దుల బతుకమ్మకు ముందస్తు చర్యలో భాగంగా పంచాయితీ ఆధ్వర్యంలో లైట్లను ఏర్పాటు చేసి మహిళలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టారు. ఏలాంటి ప్రమాదాలు జరగకుండా ఎస్సై రాజారాం, సీఐ తిరుపతిరెడ్డిల ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ను ఏర్పాటు చేశారు.

## ఏకగ్రీవమైన టీఎన్జీవోస్ యూనిట్ ఎన్నిక

కారేపల్లి, అక్టోబర్ 10, ప్రభాతవార్త :

టీఎన్జీవోస్ కేంద్ర సంఘం ఆదేశానుసారం జిల్లా ఆడహక్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం కామేపల్లి, సింగరేణి, రఘునాథపాలెం మండలాల టీఎన్జీవోస్ యూనిట్ ఎన్నికలు కారేపల్లి ప్రాథమిక ఆరోగ్య



కేంద్రంలో నిర్వహించారు. ఎన్నికల అధికారి గుమ్మడి మల్లయ్య ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికలలో టీఎన్జీవోస్ రఘునాథపాలెం యూనిట్ ఏకగ్రీవంగా ఎన్నికైంది. ఈ ఎన్నికలలో నామినేషన్లు ఎవ్వరూ వెయ్యకపోవడంతో సింగిల్ సెట్ నామినేషన్లు రావడంతో కార్యవర్గం ఎన్నిక మొత్తం ఏకగ్రీవమైందని ఎన్నికల అధికారి ప్రకటించారు. యూనిట్ అధ్యక్షునిగా మెట్టు వీరయ్య, జనరల్ కార్యదర్శిగా జాబిశెట్టి శ్రీనివాసరావు, కోశాధికారిగా మహమ్మద్ ఫజల్‌తో పాటు మరో 12మంది సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. ఈ కమిటీ పదవీ కాలం 3సంవత్సరాల పాటు కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో కన్వీనర్ కొణిదెల శ్రీనివాస్, సభ్యులు జడ్ ఎస్ జయపాల్, విజయకుమార్, కొమరగిరి దుర్గాప్రసాద్, జిల్లా నాయకులు సగ్గుర్తి ప్రకాశరావు, గుంటుపల్లి శ్రీనివాస్, రమేష్, వైరా యూనిట్ అధ్యక్షులు ప్రవీణ్, రఘునాథపాలెం యూనిట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

– నూతన కమిటీని అభినందించిన టీఎన్జీవోస్ జిల్లా నేతలు

ఏకగ్రీవంగా ఎన్నికైన రఘునాథపాలెం యూనిట్ నూతన కమిటీ సభ్యులను జిల్లా కన్వీనర్ కొణిదెల శ్రీనివాస్ నూతనంగా ఎన్నికైన వారిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ..... సంఘ బాధ్యులు ఉద్యోగుల సమైక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. ప్రతీ నాయకుడు ఉద్యోగుల సమస్యల పట్ల అవగాహన కలిగి ఉంది. వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని కోరారు. ప్రతీ ఉద్యోగి సంఘం యొక్క ఉన్నతి కోసం పాటు పడాలని కోరారు, అలాగే జిల్లా స్థాయిలో ఎదురయ్యే సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## ఉత్తమ బతుకమ్మలకు లయన్స్‌క్లబ్ బహుమతులు



వైరా, అక్టోబర్10,ప్రభాతవార్త:

వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో షిరిడి సాయిబాబా మందిరంలో నిర్వహిస్తున్న బతుకమ్మ ఆటపాట కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉత్తమ బతుకమ్మలకు ఐదుగురికి చీరలు, కన్సొలేషన్ బహుమతులను షిరిడి సాయి మందిర కమిటీ లయన్స్‌క్లబ్ సభ్యులు క్లబ్ అధ్యక్షులు



చింతలపూడి వెంకటేశ్వరరావు, 5వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు అద్దం పట్టే పూల పండుగ బతుకమ్మ అని అన్నారు. ఈకార్యక్రమంలో లయన్స్‌క్లబ్ సెక్రటరీ అబ్బూరి రమేష్, చెరుకూరు శ్రీనివాసరావు, మాదినేని ప్రసాద్, చింతోజు నాగేశ్వరరావు, రంగా సత్యనారాయణ, వజినేపల్లి చక్రవర్తి, వై.బుచ్చిరామారావు తదితరులు పాల్గొన్నారు.

## సాయి మందిరంలో అన్నదాన ం

వైరా, అక్టోబర్10,ప్రభాతవార్త:



వైరాలోని షిరిడి సాయి మందిరంలో దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కనకదుర్గ అమ్మవారు దుర్గాదేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. అనంతరం అర్చకులు బ్రహ్మశ్రీ రంగుబట్ల ప్రసాద్‌శర్మ అమ్మవారికి కుంకుమ పూజలు, గోపూజలు శివునికి అభిషేకం హోమం భక్తులచే నిర్వహించారు. అనంతరం మందిరంలో అన్నదాన కార్యక్రమాన్ని రాష్ట్ర మాజీ మార్క్‌ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మందిర కమిటీ చైర్మన్ పొడపాటి నాగేశ్వరరావు, 5వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ అన్ని దానాల కంటే అన్నదానం మహా గొప్పదని అన్నం పరబ్రహ్మ స్వరూపం అని అన్నారు. అన్నప్రసాదాన్ని భగవంతుని ప్రసాదంగా భావించి భక్తులు స్వీకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మందిర కోశాధికారి లగడపాటి బోస్, మందిర కమిటీ సభ్యులు మిద్దె చిన్న సుబ్బారావు, నల్లమోతు వెంకటేశ్వరరావు, తల్లపురెడ్డి గోపాలకృష్ణారెడ్డి, మాదినేని దుర్గాప్రసాద్, చిట్యాల పుల్లయ్య, లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు, మోహన్‌రెడ్డి, కంభంపాటి సత్యనారాయణ, ఏలూరి నరసింహారావు, రాయల ప్రసాదరావు, వై.బుచ్చిరామారావు, చరణ్‌తేజ్ పాల్గొన్నారు.

## దశదిన కర్మకు హాజరైన మట్టా దయానంద్



కల్లూరు, అక్టోబర్ 10, ప్రభాతవార్త

కల్లూరు మండలం, యర్రబోయినపల్లి గ్రామానికి చెందిన కీ.శే దొడ్డపునేని సత్యనారాయణ దశదిన కర్మ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్ పాల్గొని సత్యనారాయణ చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు, వ్యవసాయ మార్కెట్ కమిటి డైరెక్టర్ దొడ్డపునేని శ్రీనివాసరావు, ఏనుగు సత్యంబాబు, పోటూరు అర్జున్‌రావు, బత్తుల రాము, కెవిఆర్. చెన్నూరు, నల్లగట్ల పుల్లయ్య, యువ నాయకులు, ఆళ్ళకుంట నరసింహారావు, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ దుర్గా దేవి అలంకరణతో అమ్మవారు దర్శనం



కల్లూరు, అక్టోబర్ 10, ప్రభాతవార్త

దసరాను పురస్కరించుకుని మండల పరిధిలోని పుల్లయ్య బంజర గ్రామపంచాయితీ పరిధిలో గల శ్రీ కాశ్మీర మహాక్షేత్ర శివాలయంలో శ్రీదేవి శరన్నవరాత్రుల సందర్భంగా గురువారం అమ్మవారికి శ్రీ దుర్గా దేవి అలంకరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన పలువురు దంపతుల పీఠల మీద కూర్చుని ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శివాలయ అర్చకులు సురేష్‌శర్మ, కమిటి సభ్యులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుల్లయ్య బంజ గ్రామ ప్రజలు పుల్లయ్య బంజర్ కోలాట బృందం శ్రీ కాశ్మీర మహాదేవ క్షేత్రం (కల్లూరు అప్పయ్యస్వామి) మహిళలు బతుకమ్మ కోలాటంలో పాల్గొన్నారు.

## సత్తుపల్లిలో ఘనంగా బతుకమ్మ వేడుకలు వేడుకల్లో ఆడి,పాడిన ఎమ్మెల్యే డా.రాఘమయి



సత్తుపల్లి,అక్టోబర్ 10, ప్రభాతవార్త:

దసరా శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా సత్తుపల్లి జలగం వెంగళరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సమగ్ర స్రీ సంక్షేమ శాఖ, ఇందిరా క్రాంతి పథకం (ఐకేపి) శాఖల అధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన బతుకమ్మ వేడుకల్లో ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్ హాజరైయ్యారు. అంగన్‌వాడీ టీచర్లు మరియు ఐకేపీ మహిళా సంఘాల వారు వివిధ రకాల పూలతో సుందరంగా ఏర్పాటు చేసిన బతుకమ్మలు కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేశారు. సత్తుపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిణి ఎన్. కనకదుర్గ , ఏపిఎం సుబ్బారావు ఆధ్వర్యంలో జరిగినటువంటి ఈ బతుకమ్మ వేడుకలకు ప్రాజెక్టు పరిధిలోని పలు సెక్టార్ల సూపర్‌వైజర్లు మరియు ఆయా కేంద్రాల టీచర్లతోపాటు మహిళా సంఘాలు వీవోలు, మహిళలు హాజరైనారు. సుందరంగా తీర్చిదిద్దిన బతుకమ్మల చుట్టూ ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలారాణి, కౌన్సిలర్లు కంటె నాగలక్ష్మీ, మందపాటి పద్మవతి జ్యోతి, ఐకేపి అధికారిణి రత్న కుమారిలు వివిధ రకాల పూలు పేర్చి బతుకమ్మలతో బతుకమ్మ ... బతుక మ్మ ఉయ్యాలో ... బంగారు బతుకమ్మ ఉయ్యాలో .. అంటూ పలు రకాల ఆట, పాటలు, నృత్యాలతో బతుకమ్మ పండుగ విశిష్టతను తెలియజేసే విధంగా సంస్కృతి సాంప్రదాయలతో పండుగ వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్ విజయ్ కుమార్, ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్, సొసైటీ ఉపాధ్యక్షులు చల్లగుండ్ల నర్సింహారావు, ఎంపిడివో సీహెచ్. నాగేశ్వరరావు, సొసైటీ ఉపాధ్యక్షులు గాదె చెన్నారావు, కాంగ్రెస్ నాయకులు కమల్ పాషా, పింగలి శామ్యూల్, అంగన్‌వాడీ సిబ్బంది, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన దయానంద్



తల్లాడ, అక్టోబర్ 10, ప్రభాతవార్త

మండల పరిధిలోని కుర్నవల్లి సొసైటి డైరెక్టర్ పోతురాజు కోటయ్య, అలివేలు మనుమరాలు ఉర్విశ్రీని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ఆశీర్వదించారు. గురువారం ఉర్విశ్రీ అన్నప్రాశన వేడుకలో పాల్గొని రాంబాబు, మౌనిక దంపతులను కూడా ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో అన్నెం కోటారెడ్డి, కలకొడిమ సొసైటి చైర్మన్ దిరిశాల నరసింహారావు, అన్నెం వెంకటేశ్వరరెడ్డి, మాజీ పరిశ్రమల శాఖ జీఎం కొలికొండ అజయ్, గంటల వెంకటాచారి, ఎండి. బహదూర్, పోతురాజు వెంకటయ్య, ఐలూరి శేషిరెడ్డి తదితరులు ఆశీర్వదించిన వారిలో ఉన్నారు.

## గుడిపల్లి భాస్కరరావు మృతి

తల్లాడ, అక్టోబర్ 10, ప్రభాతవార్త



మండల పరిధిలోని మల్లవరం గ్రామానికి చెందిన గుడిపల్లి భాస్కరరావు (64) మృతిచెందారు. గత కొంత కాలం నుండి అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతిచెందారు. సిపిఎం పార్టీలో ఉన్నప్పుడు ఎంపిటిసిగా పోటీ చేసి పదమూడు ఓట్ల తేడాతో ఓడిపోయారు. గ్రామంలో ఎంతో సౌమ్యుడిగా పేరుంది. భాస్కరరావుకు భార్య, ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉండగా గ్రామంలో విషాదం నెలకొంది.

## సమస్యల పరిష్కారానికి ప్రజా సంఘాలను బలోపేతం చేయాలి




పెనుబల్లి, అక్టోబర్ 10, ప్రభాతవార్త

సమస్యల పరిష్కారం కోసం ప్రజా సంఘాలను బలోపేతం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మాచర్ల భారతి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సిపిఎం పెనుబల్లి మండల కమిటి సమావేశం గురువారం విఎం. బంజర్ చలమాల సూర్యనారాయణ భవన్‌లో జరిగింది. ఈ సందర్భంగా మాచర్ల భారతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుచేయాలని డిమాండ్ చేశారు. రైతు వ్యవసాయ కూలీ యువజన విద్యార్థి సంఘాలను బలోపేతం చేసి వారు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం పోరాడాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యవసర ధరలను అదుపు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందాయన్నారు. పెనుబల్లి మండలంలో పోడు సాగు చేసుకుంటున్న పేదలైన గిరిజనేతరులకు పట్టాలు ఇవ్వాలని సిపిఎం జిల్లా కమిటి సభ్యులు మాదినేని రమేష్ పేర్కొన్నారు. మండలంలోని బ్రహ్మలకుంట, లంకపల్లి, పార్థసారథిపురం, భవన్నపాలెం గ్రామాల్లో గిరిజనేతర పేదలు పోడు సాగు చేస్తున్నారని ప్రభుత్వం వారికి పట్టాలు అందే వరకు పోరాడుతామన్నారు. గిరిజనులు సాగు చేసుకుంటున్న భూములకు బ్యాంకు ఋణాలు, నీటి వసతి కల్పించాలని డిమాండ్ చేశారు. హైడ్రా పేరుతో పేదల గృహాలను కూల్చడం సరికాదని, చెరువుల ప్రభుత్వ భూముల నిబంధనలకు విరుద్ధంగా ఆక్రమించి నిర్మించిన పెద్ద పెద్ద భవనాలను కూల్చి పేదలకు ప్రత్యామ్నాయ శాశ్వత వసతి పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటి సభ్యులు చలమాల విఠల్‌రావు, మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు, కండిసత్యం, రాజినేని మంగమ్మ, గుడిమెట్ల బాబు పాల్గొన్నారు.

## టీఎన్జీవోస్ రఘునాథపాలెం యూనిట్ కోశాధికారిగా మహమ్మద్ ఫజల్ ఎన్నిక

కామేపల్లి, అక్టోబర్ 10 ప్రభాతవార్త:

జిల్లా అడహాక్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం జరిగిన ఎన్నికలలో కామేపల్లి మండలం రుక్కితండా గ్రామ పంచాయితీ కార్యదర్శి మహమ్మద్ ఫజల్ జిల్లా కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రతి ఒక్క ఉద్యోగి అభ్యున్నతి కోసం తన శాయశక్తుల కృషి చేస్తానని అన్నారు.ఫజల్‌ను పలువురు ఉద్యోగులు అభినందించారు.




సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్

## చరిత్రలో ఎన్నడూలేని విధంగా 3300 బతుకమ్మ కర్రలు పంపిణి



తల్లాడ, అక్టోబర్ 10, ప్రభాతవార్త

తల్లాడ లయన్స్ క్లబ్ చరిత్రలో బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకోవడం కోసం మహిళలకు 3300 బతుకమ్మ ఆడే కర్రలు పంపిణీ చేయడం జరిగిందని తల్లాడ లయన్స్ క్లబ్ చైర్మన్ బెల్లంకొండ ఆంజనేయులు వెల్లడించారు. బతుకమ్మ ఆడే 40 సెంటర్లను గుర్తించి పంపిణీ చేపట్టడం జరిగిందని, ఉమ్మడి ఖమ్మం, నల్గొండ జిల్లాల్లో కూడా నామమాత్రంగా కర్రలు పంపిణీ చేయడం జరిగిందని, కమిటి సభ్యుల సహకారంతో తొలిసారిగా పెద్ద సంఖ్యలో పంపిణీ చేయడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బండి శ్రీను, దారా శ్రీను, నాగేశ్వరరావు, తోట మురళి, రామాంజేయ, కటికి వెంకటేశ్వరరావు, దాసరి శ్రీనివాసరావు, ఎం. నరసింహారావు, వేమిరెడ్డి వెంకట నారాయణరెడ్డి, పి. నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## రంగం బంజర్‌లో అన్నదానం



తల్లాడ, అక్టోబర్ 10, ప్రభాతవార్త

మండల పరిధిలోని రంగం బంజర్‌లో ఆలయ కమిటి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ గురువారం ప్రారంభించారు. అంతకు ముందు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మతాలకతీతంగా సాంప్రదాయం ప్రకారం పండుగలు నిర్వహించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాపా సుధాకర్, దుండేటి వీరారెడ్డి, దగ్గుల రఘుపతిరెడ్డి, దశరథ్‌నాయక్, రాయల రాము, తుమ్మలపల్లి రమేష్ పాల్గొన్నారు.

## కోట మైసమ్మ తల్లి దేవాలయం నందు అన్నదానం

తల్లాడ, అక్టోబర్ 10, ప్రభాతవార్త



తల్లాడలోని కోట మైసమ్మ తల్లి దేవాలయం నందు శ్రీదేవీ శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గురువారం అన్నదాన కార్యక్రమాన్ని ఆర్యవైశ్య సంఘం నాయకులు నంబూరి మోహన్‌రావు ప్రారంభించారు. గత వారం రోజుల నుండి పూజా కార్యక్రమాలు జరుగుతుండగా అన్నదాన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో సతీష్ అయ్యగారు, అనుమోల కృష్ణారావు, దగ్గుల శ్రీనివాసరెడ్డి, కేతేపల్లి భాస్కరరావు, కోటగిరి ప్రవీణ్, భూమా శ్రీనివాసరావు, మిట్టపల్లి కృష్ణ, పసుమర్తి కృష్ణారావు, దేవాలయ చైర్మన్ లగడపాటి నెహ్రూ తదితరులు పాల్గొన్నారు.

## పండితాపురంలో ఘనంగా దేవి నవరాత్రి ఉత్సవాలు



*కామేపల్లి, అక్టోబర్ 10 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలోని కొత్త కాలనీ సెంటర్‌లో మేరా మా యాడి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శ్రీదేవినవరాత్రి ఉత్సవాలు గత వారం రోజుల నుండి విశేష పూజలతో నిర్వహించారు. గురువారం దుర్గాష్టమి సందర్భంగా దుర్గాదేవి అవతారంలో ఉన్న అమ్మవారికి డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ దంపతులు పీతలపై కూర్చుని పూజలు నిర్వహించారు. ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం మహా అన్నదానంను ప్రారంభించారు. అమ్మవారి కృపతో గ్రామాలలో శాంతియుత వాతావరణం నెలకొని, పాడిపంటలతో సస్యశ్యామలంగా ఉండాలని ప్రార్ధించిన్నట్లు తెలిపారు. మేరా మా యాడి ఉత్సవ కమిటీని అభినందించారు. దాదాపు 25మంది మాల ధరించి



నియమ నిష్టలతో పాల్గొన్న వారికి అమ్మవారి అండదండలు పుష్కలంగా ఉంటాయని ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎస్‌కె ఫత్తే మహమ్మద్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, సొసైటీ ఉపాధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, బానోతు నర్సింహానాయక్, మేకపోతుల మహేష్, జక్కంపూడి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు బానోత్ ముత్తయ్య, బానోత్ సీతారాములు, గుగులోత్ ఉపేందర్, గుగులోత్ శాంతి, బోడ నాగు, బానోత్ జగపతి బాబు, రాయల నాగశంకర్, బండి ఉపేందర్, బానోతు చింటూ, ఉత్సవ కమిటీ సభ్యులు ఎల్‌హెచ్‌పిఎస్ మండల అధ్యక్షులు భూక్యా నాగేంద్రబాబు, బాదావత్ నాగరాజు, బండి లక్షీనర్సు, అంబడిపూడి సత్యం, చల్ల మల్లయ్య, భూక్యా రఘు, జి.రవి, జి.నగేష్, నాగండ్ల జగ్గయ్య, గిరిజన సంఘం పెద్దలు, భక్తులు, భారీగా పాల్గొన్నారు.

## ప్రజలు ఆరోగ్యంగా ఉండి ఆనందంగా జీవించాలి...



*కామేపల్లి, అక్టోబర్ 10 ప్రభాతవార్త:*

ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారి డాక్టర్ నెల్లూరి చందన మహిళలు, రోగులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నెలకొల్పిన టెలి మనస్వి గురించి గురువారం వివరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతీ ఇల్లు సమస్యల నిలయమే అనీ, ప్రతీ మనిషి శారీరకంగా, మానసికంగా, దృడంగా ఉన్నప్పుడే కుటుంబాలు సంతోషదాయకంగా, ఆరోగ్యంగా ఉంటారన్నారు. మానసిక ఆందోళనతో మద్యపానం మానలేకపోవడం భార్యాభర్తలు మానసిక దౌర్బల్యంతో గొడవలు పడడం, విద్యార్దులు ఆత్మ నూన్యతకు గురికావడం, ప్రతీ చిన్న విషయానికి చిరాకు పడడం మానసికంగా కృంగి పోవడం వంటి సమస్యలతో సతమతమవుతున్న వారు టెలి మానస్వి 14416 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేస్తే తక్షణమే మానసిక సమస్యకు పరిష్కారం చెబుతారని డాక్టర్ చందన అన్నారు. ఈ కార్యక్రమంలో పీడీఎమ్‌వో డాక్టర్ సుదీప్, సీహెచ్‌ఓ సుధారాణి, 104 ఫార్మాసిస్ట్ కొత్తపల్లి కృష్ణారావు, ఎఎన్ఎం రమణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## అశ్వారావుపేట సిఐకి గోల్డ్ మెడల్



*అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 10 ప్రభాతవార్త:*

అశ్వారావుపేట సిఐ కరుణాకర్ రెండు గోల్డ్ మెడల్స్, ఒక సిల్వర్ మెడల్, ఒక బ్రౌంజ మెడల్ సాధించడం జరిగింది. పోలీస్ జోనల్ మీట్‌లో సైంటిఫిక్ ఎయిడ్స్ ఇన్వెస్టిగేషన్ మీద జరిగిన ఈ కార్యక్రమంలో సిఐ కరుణాకర్ ఈ మెడల్స్‌ను సాధించారు. కాగా గురువారం స్థానిక ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ మెడల్స్ సాధించిన సిఐ కరుణాకర్‌ను ప్రత్యేకంగా అభినందించారు.

## సర్కార్ బడిలో సొంత వంటకాలు మధ్యాహ్న భోజన వర్కర్లతో వంటలు చేయించుకున్న హెచ్‌ఎం

### వివాదంలో చిక్కుకున్న ప్రధాన ఉపాధ్యాయుడు

### బడిని సొంత ఇంటిలా ఉపయోగించుకున్న హెచ్‌ఎం

### హెచ్‌ఎంకు షోకాజ్ నోటిస్ ఇచ్చిన ఎంఈవో





*సత్తుపల్లి, అక్టోబర్ 10, ప్రభాతవార్త:*

విల్లలకు విద్యా బుద్దులు నేర్పించే సరస్వతి నిలయంలో దసరా సెలవులను సైతం లెక్క చేయడకుండా సర్కార్ బడిని సొంత ఇంటిలా ఉపయోగించుకొని విందు వంటకాలు తయారు చేసి ఆరగించిన ఓ ప్రధానోపాధ్యాయుడి ఉదంతం సత్తుపల్లిలో వెలుగు చూసింది. గురువారం మధ్యాహ్న భోజన కార్మికులు దసరా సెలువుల్లో సైతం నిబంధనలకు విరుద్దంగా పట్టణంనలోని పాత సెంటర్‌లోగల సర్కార్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చిత్తలూరి ప్రసాద్ మాతృమూర్తి ఇటీవల మృతి చెందగా ఆమె చిన్న కర్మకు గురువారం పాఠశాలను తన సొంత ఇంటిలా నిబంధనలకు విరుద్దంగా వంటలు చేయించిన సంఘటన పలువురు వీడియోలు తీసి సోషల్ మీడియాలో పోస్టు చేయడంతో ఈ సంఘటన జిల్లా వ్యాప్తంగా సంచలనం రేపింది. మాతృమూర్తి చిన్న కర్మకు వివిద ప్రాంతాల నుండి బంధవులు, స్నేహితులు ఇంటికి చేరడంతో తాను విధులు నిర్వహించే పాఠశాలలో సెలవుల్లో ఉన్నటువంటి మధ్యాహ్న భోజన కార్మికులతో వంటా, వార్పు పనులు చేయించిన సంఘటన పట్ల ప్రధానోపాధ్యాయుడుని పలు ప్రజా సంఘాల వారు తీవ్రంగా ఈ సంఘటన పట్ల వ్యతిరేకిస్తున్నారు.

**హెడ్‌మాస్టర్‌కు సోకాజ్ నోటీసు ఇచ్చిన ఎంఈవో :**

సత్తుపల్లి పాత్ సెంటర్ సమీపంలో ప్రాథమిక పాఠశాల హెడ్‌మాస్టర్ చిత్తలూరి ప్రసాద్ దసరా సెలవుల్లో సైతం బడిని, బడిలో పన చేసే మధాహ్న బోజన వర్కర్లను తల్లి చిన్న కర్మలకు వంటలు చేయించుకున్న సంఘటన గురువారం సోషల్ మీడియాలో హల్ చల్ చేయడంతో సత్తుపల్లి మండల విద్యాశాఖ అధికారి ఎన్. రాజేశ్వరరావు సంబంధిత హెడ్‌మాస్టర్ చిత్తలూరి ప్రసాద్‌కు షోకాజ్ నోటీస్ ఇవ్వడం జరిగిందని మండల విద్యాశాఖ అధికారి ఎన్. రాజేవ్వరరావు గురువారం ప్రభాతవార్తకు చెప్పారు. ఈ పాఠశాల హెడ్ మాస్టర్ గతంలో సెలవు రోజుల్లో విద్యార్థులను పిక్‌నిక్‌కు తీసుకెళ్లారనే ఆరోపణపై ఉన్నతాధికారులు విచారణ జరిపి గతంలో ఈయనను సస్పెండ్ చేశారు. తరువాత ఈ ఆర్డర్ కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకోవడం తో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు డిప్టేషన్‌పై మార్చడం జరిగింది. ఆ డిప్టేషన్‌ను సవాల్ చేస్తూ ఇదే పాఠశాలలో ఆర్డర్ తెచ్చుకొని ఇదే పాఠశాలలో హెడ్ మాస్టర్‌గా చిత్తలూరి ప్రసాద్ కొనసాగుతున్నారు. గురువారం సెలవులలో సైతం బడిని ఇంటిలా ఉపయోగించుకున్న సంఘటన పలువురు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడంతో ఈ విషయం ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## నిబంధనలకు విరుద్దంగా విద్యుత్ శాఖ పనిముట్లుకొనుగోలు

### పోలీసులకు ఫిర్యాదు చేసిన విద్యుత్ శాఖ అధికారులు

*కూసుమంచి, అక్టోబర్ 10, ప్రభాతవార్త :*

కూసుమంచి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి పక్కన గల పాత ఇనుము షాపు యజమాని విద్యుత్ శాఖకు చెందిన పలు సామాన్లను భారీగా కొనుగోలు చేసి డంపింగ్ చేసిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. వీటిని పసిగట్టిన విద్యుత్ శాఖ అధికారులు పాత ఇనము షాపు వద్ద సోదాలు చేయగా విద్యుత్ శాఖ సంబంధించిన పలు సామాన్లు భారీగా లభ్యమయ్యాయి. దీంతో కూసుమంచి పోలీసులకు విద్యుత్ శాఖ అధికారులు ఫిర్యాదు చేశారు.

నాయకుల లాబీయింగ్...

కాంగ్రెస్‌పార్టీకి చెందిన ఓ ప్రజా ప్రతినిధిపాత ఇనుము షాపు యజమానిపై కేసు పెట్టొద్దు ఈ ఒక్కసారి క్షమించండి అంటూ విద్యుత్ శాఖ అధికారుల వద్దకు వెళ్లి అడగడంతో ఆ ప్రజా ప్రతినిధి పై విద్యుత్ శాఖ అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## కాంగ్రేస్ నేత నెల్లూరి భద్రయ్యను పరామర్శించిన నేతలు



*నేలకొండపల్లి, అక్టోబర్ 10 ప్రభాతవార్త:*

ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన కాంగ్రేస్ పార్టీ సీనియర్ నెల్లూరి భద్రయ్యను గురువారం రాష్ట్ర గిడ్డంగుల సంస్ద చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాదు మండ్రాజుపల్లి కొత్తూరు గ్రామం నందు పరామర్శించారు. ప్రమాదం ఏవిధంగా జరిగింది అనే విషయాలను వారు భద్రయ్యను అడిగి తెలుసుకున్నారు. అలాగే, కొరట్లగూడెం గ్రామం నందు అనార్యోగంతో మృతి చెందిన పసుపులేటి వెంకమ్మ కుటుంబ సభ్యులను వారు పరామర్శించారు. అంతేకాక, ఆరెగూడెం గ్రామం నందు ఇటీవల మృతి చెందిన వడ్డే లక్ష్మయ్య మృతిని పురస్కరించుకుని వారు మృతుడు వడ్డే లక్ష్మయ్య కుటుంబ సభ్యులను వారు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రేస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ, కాంగ్రేస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గం కన్వీర్ బచ్చలకూరి నాగరాజు, ఓబిసి సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు బోయిన వేణు, మండల కాంగ్రేస్ నాయకులు కొత్తపల్లి సుబ్బయ్య, వడ్డే జగన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీవారి కళ్యాణోత్సవం వేడుకలు

*నేలకొండపల్లి, అక్టోబర్ 10 ప్రభాతవార్త:*



దసరా పర్వదినం, శ్రీవెంకటేశ్వం స్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని గురువారం నేలకొండపల్లి లోని శ్రీవెంకటేశ్వ రస్వామి దేవాలయం నందు ఘనంగా శ్రీస్వామి వారి కళ్యాణోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణోత్సవం వేడుకలలో శ్రీవెంకటేశ్వరస్వా మి దేవాలయం నందు ఆదేవాలయం మాజీ చైర్మన్ రాయపూడి శ్రీనివాసరావు, ఉష దంపతులు పీటల మీద కూర్చుని ప్రత్యేక పూజలు చేసారు. ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ కార్యనిర్వహణాధికారి కే.శ్రీకాంత్, అర్చకులు తూపురాణి మధుసూదనాచార్యులు, జూనియర్ అసిస్టెంట్ లక్ష్మీకళ్యాణీ, సిబ్బంది చింతేటి కృష్ణ, శ్రీను, తోట సత్యం, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# సద్దుల సంబురం...

- వెళ్లి రావమ్మా... గౌరమ్మ...
- చివరిరోజు ఆడిపాడి సందడి చేసిన ఆడపడుచులు
- ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు
- చెరువులు, వాగుల్లో నిమజ్జనాలు
- సందడిగా మారిన జిల్లా కేంద్రం







కొత్తగూడెం, అక్టోబర్ 10 – ప్రభాతవార్త: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచే బతుకమ్మ సంబురాలు గురువారం రాత్రి జరిగిన సద్దుల బతుకమ్మ సంబురాలతో ముగిసింది... "చిత్తు.. చిత్తూల బొమ్మ శివుని ముద్దుల గుమ్మ... బంగారు బొమ్మ దొరికె ఈ వాడలోనా... బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో.." అంటూ మహిళలు ఆడిపాడి చివరి రోజు సందడి చేశారు. తొమ్మిది రోజులు కొలువుదీర్చిన బతుకమ్మ తల్లిని చివరిరోజు ఆడిపాడి నిమజ్జనం చేసి సాగనంపారు. తమను సల్లంగా చూడమ్మ... అంటూ పూజలు చేశారు. చివరిరోజు కావడంతో సాయంత్రం నుంచే వేడుకలు మొదలయ్యాయి. జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో పండుగ వాతావరణం నెలకొంది. వెళ్లి రావమ్మా... గౌరమ్మ తల్లి అంటూ మహిళలు, ఆడపడుచులు బతుకమ్మకు చివరి రోజు వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా కొత్తగూడెంలోని గోధుమవాగు, ముర్రేడు వాగు ఘాట్లతో పాటు రుద్రంపూర్, గౌతంపూర్, లక్ష్మీదేవిపల్లి, సుజాతనగర్ , పాల్వంచ చింతలచెరువు, రాతిచెరువు వద్ద ఉన్న ఘాట్ల వద్ద మహిళలు బతుకమ్మలు ఆడిపాడి సందడి చేశారు. ఈ సందర్భంగా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్నారు.

# రైతుల సంక్షేమమే లక్ష్యంగా మార్కెట్ కమిటీ పనిచేయాలి

**సంక్రాంతి నాటికి ముద్దులపల్లి మార్కెట్ యార్డ్ పెండింగ్ పనులు పూర్తి**

**సన్నరకం వడ్లకు క్వింటాల్ 500రూపాయల బోనస్**

**రైతులు లాభదాయక పంట ఆయిల్‌పామ్ సాగుకు ముందుకు రావాలి**

**ముద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న మంత్రులు**







ఖమ్మం రూరల్,అక్టోబర్ 10, ప్రభాతవార్త: రైతుల సంక్షేమమే లక్ష్యంగా నూతన మార్కెటింగ్ కమిటీ పని చేయాలని, రైతులకు మద్దతు ధర అందేలా కృషి చేయాలని రాష్ట్ర మంత్రులు తుమ్మలనాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు అన్నారు. గురువారం మంత్రులు ఖమ్మంరూరల్ మండలం ముద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్నారు. మంత్రుల సమక్షంలో ముద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులుగా నియమించబడిన బి.హరినాథబాబు, ఉపాధ్యక్షులుగా నియమితులైన వి.నరేందర్‌రెడ్డి, ఇతర పాలకవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళిశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ నిబద్ధత కలిగిన కార్యకర్తలను గుర్తించి పదవులు అందిస్తున్నామన్నారు. ముద్దులపల్లి మార్కెట్ పూర్తి చేసేందుకు 20కోట్లు మంజూరు చేశామని మంత్రి తెలిపారు. గతంలో తనకు పాలేరు ఎమ్మెల్యేగా అవకాశం వచ్చినప్పుడు ఇక్కడ ఉన్న త్రాగునీరు,సాగు నీటి సమస్యలు శాశ్వతంగా పరిష్కరించామని తిరుమలాయపాలెం మండలంలో ఉన్న నీటి సమస్యను పరిష్కరించడంతో ఎకరానికి కోట్ల రూపాయల విలువ కలిగిందన్నారు. కరువు ప్రాంతంగా ఉన్న పాలేరు నియోజకవర్గాన్ని అత్యంత సాగునీరు వసతి కలిగిన ప్రాంతంగా తీర్చిదిద్దామని అన్నారు. పాలేరు నియోజకవర్గంలో ఉన్న నదుల మీద చెక్‌డ్యాంలు, బ్రిడ్జిలు కట్టామన్నారు. ఇంటింటికి నల్లా పెట్టి త్రాగునీరు అందించావన్నారు. కాల్వ క్రింద లేని మండలాలు పామాయిల్ సాగు చేయాలని, రైతులు మరింత లాభంపొందుతారని మంత్రి తెలిపారు. పాలేరు అసెంబ్లీ నియోజకవర్గానికి నలువైపులా జాతీయ రహదారి వచ్చాయని, అన్ని గ్రామాలకు రోడ్లు వచ్చాయని అన్నారు. మార్కెట్ కమిటీ పాలకవర్గ క్రింద వచ్చిన పదవులు రైతులసంక్షేమం కోసం చిత్తశుద్ధితో వినియోగించాలన్నారు. పాలేరు నియోజకవర్గానికి ఉన్న వనరులను సమర్థవంతంగా వినియోగించుకుంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కోరారు. మన రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికి రైతులకు ఇచ్చిన హామీ మేరకు 2లక్షల రుణమాఫీ క్రింద 18వేల కోట్ల మాఫీ చేశామని మంత్రి తెలిపారు. 2లక్షలపైన ఉన్న రుణాలు ఉన్న రైతులకు షెడ్యూల్ ప్రకటించి రుణమాఫీ పూర్తి చేస్తామన్నారు. దేశంలో అత్యధికంగా వరి పండించే రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని, సన్నాలు పండించే రైతులకు క్వింటాల్‌కు 500 రూపాయల బోనస్ ప్రకటించామన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ముద్దులపల్లి వ్యవసాయ మార్కెట్‌ను అభివృద్ధి చేసేందుకు అన్ని విధాల చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఖమ్మం మార్కెట్‌కు వచ్చే ఓవర్‌లోడ్‌ను ముద్దులపల్లి మార్కెట్ గ్రహిస్తుందన్నారు. ముద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ పెండింగ్ పనులు 3నెలల్లో పూర్తి చేసి సంక్రాంతి నాటికి మార్కెట్ ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీ అమలు చేస్తున్నామన్నారు. 6నెలల సమయంలో 4 గ్యారెంటీ అమలు చేశామన్నారు. 27రోజుల్లో సుమారు 18వేల కోట్ల రుణాలు 24లక్షల మంది రైతులకు రుణమాఫీ చేశామన్నారు. 2లక్షలకంటే ఎక్కువ ఉన్న రుణాలు షెడ్యూల్ ప్రకారం చెల్లిస్తే పెండింగ్ రుణమాఫీ నిధులు సైతం ప్రభుత్వం విడుదల చేస్తుందన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో అన్ని వర్గాల విద్యార్థుల కోసం 25 ఎకరాల్లో సమీకృత గురుకులాల నిర్మాణం చేస్తున్నామని శుక్రవారం మొదటి విడత సమీకృత గురుకుల పాఠశాల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్నామన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి నెలాఖరు నాటికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి ప్రతి ఇంటికి 5లక్షల రూపాయల సహాయం అందిస్తామన్నారు. చెరువుల ఎఫ్‌టిఎల్ బఫర్ జోన్లలో పెద్ద పెద్ద బంగ్లాలు కట్టుకున్న బడాబాబుల నిర్మాణాలపై హైకోర్టు అనేక సార్లు అక్షింతలు వేసినప్పటికి గత ప్రభుత్వాలు పట్టించుకోలేదని తమ ప్రభుత్వం చెరువుల పరిరక్షణకు చర్యలు తీసుకుంటుందని అక్రమ నిర్మాణాలను తొలగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్, చైర్మన్లు రాయల నాగేశ్వరరావు, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎంఏ అలీమ్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, సిపిఐ రాష్ట్ర కంట్రోల్ చైర్మన్ మహమ్మద్ మౌలానా, రూరల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కళ్లెం వెంకటరెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు అంబటి సుబ్బారావు, బెల్లం శ్రీను, రామ సహాయం నరేష్‌రెడ్డి, తమ్మినేని నవీన్, కూసుమంచి మండల అధ్యక్షుడు గురుమూర్తి, బండి జగదీశ్, సుధాకర్, గురునారాయణ, అంజయ్య, మొక్క శేఖర్, కొప్పుల అశోక్, అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# సమిష్టికృషితో లక్ష్యసాధన

**- మణుగూరు ఏరియా ఆత్మీయ సహపంక్తి భోజన కార్యక్రమంలో జీఎం దుర్గం రామచందర్**



మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 10 : సమిష్టి కృషితో లక్ష్యాలను సాధించవచ్చునని మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ అన్నారు. ఆయన గురువారం మణుగూరు ఏరియా వర్క్‌షాప్ నందు నిర్వహించిన ఉజ్వల సింగరేణి-ఉద్యోగుల పాత్ర అవగాహన, సింగరేణీయుల ఆత్మీయసహపంక్తి భోజన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. సింగరేణి సంస్థ 2023-24 వార్షికలక్ష్యం 700లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని నూరుశాతం సాధించిన సందర్భంగా రాష్ట్రప్రభుత్వం, సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఆదేశాలమేరకు ఏరియాలో ఆత్మీయసహపంక్తి భోజన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఉత్పత్తి లక్ష్యం ఎంతపెద్దదైనా సమిష్టికృషితో సునాయాసంగా సాధించవచ్చునన్నారు. 2023-24 లక్ష్యసాధన స్ఫూర్తితో ప్రతిఒక్కరు పనిచేయాలన్నారు. 2024-25 వార్షిక లక్ష్యం 72మిలియన్ టన్నులు సాధించి సరికొత్త రికార్డు సృష్టించాలన్నారు. తొలుత ఎల్ఈడీ స్క్రీన్ ద్వారా సీఎం, డిప్యూటీసీఎం, సీఅండ్ఎండీల సందేశాన్ని ప్రదర్శించి నూతన గనులు, థర్మల్, సోలార్ విద్యుత్‌ప్లాంట్లు, ఇతర వ్యాపారవిస్తరణ అంశాలపై ఉద్యోగులకు పవర్‌పాయింట్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీరు ఆర్.శ్రీనివాస్, డీజీఎంలు ఎస్.రమేష్, ఎం.అనురాధ, రామకృష్ణ, డీవైఎస్ఈలు శోభన్, శ్రీనివాస్, సెక్యూరిటీ ఆఫీసర్ కె.శ్రీనివాస్, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు వై.రాంగోపాల్, వి.కృష్ణంరాజు, సీఎంవోఏఐ ఉపాధ్యక్షులు సాయిల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నదానం మహాదానం

**అన్నదానాన్ని ప్రారంభించిన మంత్రి తుమ్మల**

ఖమ్మం అర్బన్, అక్టోబర్ 10, ప్రభాతవార్త:



దేవి నవరాత్రోత్సవాల్లో భాగంగా అమ్మవారి విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యవసాయ,మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. గురువారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రఘునాథపాలెం మండల పరిధిలోని వి.వెంకటాయపాలెం గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా నవరాత్రోత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహం వద్ద మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కుతుంబాక పుల్లయ్య కుటుంబసభ్యుల ఆధ్వర్యంలో భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్, నాయకులు సాధు రమేష్‌రెడ్డి,మాజీ ఎంపీటీసీ యర్రగడ్డ హన్మంతరావు, ఆలయ కమిటీ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.